



www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

శుక్రవారం 08 నవంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 222 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## కుటుంబ సర్వేను విజయవంతం చేయండి

హైదరాబాద్,నవంబర్ 7(అక్షరంన్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా పూర్తి చేసేందుకు చిత్త శుద్ధితో కృషిచేయాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై గురువారం ప్రత్యేకాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సీఎస్ సమీక్షించారు.

## చట్టం తనపని తాను చేసుకు పోతుంది



- భుజాలు తడుముకుంటున్న కెటిఆర్
- అరాచకాలు బయటపడుతుంటే భయం పట్టుకుంది
- రైతులకు, నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం
- తొర్రూరు మార్కెట్ కమిటీ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

**మహబూబాబాద్, నవంబర్7 అక్షరంన్యూస్)** 'గుమ్మడి కాయల దొంగ అంటే.. భుజాలు ఎందుకు తడుముకుంటున్నవ్ కేటీఆర్..?' అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. కేటీఆర్.. నువ్వు చేసిన తప్పేంటో నీకు తెలుసు.. పడబోయే శిక్ష ఏంటో నీకు తెలుసు' అని అన్నారు. 11 నెలలుగా బీఆర్ఎస్ ప్రభుత్వ అరాచకాలు ఒక్కొక్కటిగా బయటపడుతు న్నాయని అన్నారు. గురువారం తొర్రూర్ వ్యవసాయ నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార సభలో ఆయన మాట్లాడుతూ.. 'తల తాకట్టు పెట్టయిన డిసెంబర్ లోపు 13 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని అన్నారు. 'రుణమాఫీ అయ్యాక నీ తల ఏ టైర్ కింద పెడతావో ఆలోచించుకో' అని అన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరే సమయంలో కేసీఆర్‌ను తండ్రిలా భావించి కాళ్లు మొక్కానని అన్నారు. కానీ తడిగుడ్డతో గొంతు కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు నాలుగు గోడల మధ్య కాళ్లు పట్టుకొనే అవసరం లేదని అన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు 'పొంగులేటి హోం మంత్రా..? అలా ఎందుకు మాట్లాడుతున్నారు' అని అంటున్నారని, తాను క్యాబినెట్ మంత్రినని, అన్ని విషయాలూ మాట్లాడుతానని అన్నారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానని అంటున్నారని, పాదయాత్ర చేస్తారో.. మోకాళ్ల యాత్ర చేస్తాడో నిర్ణయం ఆయనే తీసుకోవాలని పొంగులేటి ఎద్దేవా చేశారు. తాను ఆ పార్టీ, ఈ పార్టీ నేతలను అరెస్టు చేస్తారని ఎక్కడా చెప్పలేదని తెలిపారు. దానికి శ్రీనివాస్ రెడ్డి అదాని కాళ్లు మొక్కాడని ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. తనకు చట్టం తెలుసునని, ఎప్పుడు, ఎక్కడ ఏం జరగాలో అది జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి

➤ మిగతా 2వ పేజిలో..

## జైలుకు వెళ్లడానికి నేను సిద్ధమే

- యోగా చేసి ట్రిమ్ముగా తయారై వస్తా
- నీ ఉడత బెదిరింపులకు భయపడేది లేదు
- ఈ రేసింగ్‌తో హైదరాబాద్ ఇమేజ్ పెంచా
- మెఘా కంపెనీపై కేసు పెట్టే దమ్ముందా
- మీడియా సమావేశంలో కెటిఆర్ హాట్ కామెంట్స్



**హైదరాబాద్, నవంబర్ 7అక్షరంన్యూస్)**

జైలుకు వెళ్లేందుకు నాకు ఎలాంటి అభ్యంతరం లేదని బిఆర్ఎస్ నేత కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నా మీద ఎందుకు కేసులు పెడుతావ్.. హైదరాబాద్ ఇమేజ్ పెంచినందుకా..? అని సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఫార్ములా-ఈ రేస్ విషయంలో మీడియాకు చెప్పిందే.. అక్కడ చెబుతా. గవర్నమెంట్‌గా నిర్ణయం తీసుకున్నానని చెబుతాను. హైదరాబాద్, తెలంగాణ అభివృద్ధి దృష్ట్యా నిర్ణయం తీసుకున్నాను. నా మీద కేసులు ఎందుకు పెడుతావ్.. హైదరాబాద్ ఇమేజ్ పెంచినందుకా..? లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చినందుకా..? ప్రపంచపటంలో హైదరాబాద్‌ను నిలబెట్టినందుకా..? బెంగళూరును దాటి హైదరాబాద్‌లో ఐటీ ఎగుమతులు పెంచినందుకా..? పారిపోతాయన్న కంపెనీలను కాపాడినందుకా..? దిగ్గజ కంపెనీలకు డ్రీమ్ డెస్టినేషన్‌గా మార్చినందుకా..? కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర పిల్లల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసినందుకా..? అని సూటిగా ప్రశ్నించారు. అటెన్షన్ డైవర్షన్ గేమ్‌లతో

➤ మిగతా 2వ పేజిలో..

## ఉద్యోగ నియామకాల ఎంపిక ప్రక్రియ

- మధ్యలో నిబందనలు మార్చరాదు..
- సుప్రీంకోర్టు కీలక తీర్పు



**న్యూఢిల్లీ, నవంబర్7**

**నేటివార్త :** సుప్రీంకోర్టు గురువారం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఎంపిక పక్రియ ప్రారంభమైన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల్లో నియామకాలకు సంబంధించిన నిబంధనలను మార్చలేమని కోర్టు పేర్కొంది. పోస్టుల ఎంపిక పక్రియ ప్రారంభమైన తర్వాత నియమాలను మధ్యలో మార్చలేమని సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పు చెప్పింది. ఈ కేసు రాజస్థాన్ హైకోర్టులో ఓ ప్రభుత్వ పోస్టు రిక్రూట్‌మెంట్‌కు సంబంధించినది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు తీర్పుల చెప్పింది. సీజేఐ

➤ మిగతా 2వ పేజిలో..

## 11 నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత



- పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లుగా పరిస్థితి
- ధాన్యం కొనే దిక్కులేక రైతుల అవస్థలు
- దళారుతలో కుమ్మక్కయిన మిల్లర్లు
- సంస్థాగతంగా బిజెపి బలోపేతం చేయాలి
- ప్రజల సమస్యలపై ఎక్కడిక్కడ పోరాటాలు
- పార్టీ కార్యశాలలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## వ్యాపారానికి కాదు.. గుత్తాధిపత్యానికి వ్యతిరేకం

- బిజెపి విమర్శలపై రాహుల్ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, నవంబర్7అక్షరంన్యూస్)**

తాను వ్యాపార వ్యతిరేకిని కాదని, కేవలం గుత్తాధిపత్యాన్ని మాత్రమే వ్యతిరేకిస్తానని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తనను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందన్నారు. అందుకే 'ఓ విషయంపై స్పష్టతనివ్వాలని అనుకుంటున్నట్లు వెల్లడించారు. వ్యాపారంలో గుత్తాధిపత్యం కారణంగా మిగతా వారు అవకాశాలు కోల్పోతారని అన్నారు. భాజపా లోని కొందరు వ్యక్తులు నన్ను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరిస్తున్నారు. ఉద్యోగాల కల్పన, వ్యాపారానికి, ఆవిష్కరణలకు, పోటీతత్వానికి మద్దతు ఇస్తానని అన్నారు. నేను వ్యాపార వ్యతిరేకిని అస్సలే కాదు. గుత్తాధిపత్యానికి, మార్కెట్ నియంత్రణ శక్తులకు వ్యతిరేకం అన్నారు. కేవలం వేళ్ల సంఖ్యలో వ్యక్తులు ఆధిపత్యం చెలాయించడానికి తాను పూర్తిగా

➤ మిగతా 2వ పేజిలో..

## బెంగళూరులో బ్రిటన్ మాజీ ప్రధాని సందడి



**బెంగళూరు, నవంబర్ 7 అక్షరంన్యూస్)**

బ్రిటన్ మాజీ ప్రధాని, భారత సంతతికి చెందిన రిషి సునాక్ బెంగళూరులో మెరిశారు. తన భార్య అక్షతా మూర్తితో కలిసి ఓ కాఫీ షాప్‌లో సందడి చేశారు. స్థానికులతో ఫొటోలు, సెల్ఫీలు దిగుతూ ఆకట్టుకున్నారు. రిషి సునాక్, ఆయన భార్య అక్షతా మూర్తి ఇటీవలే బెంగళూరులోని థర్డ్ వేవ్

➤ మిగతా 2వ పేజిలో..

## పవన్ కళ్యాణ్‌తో హోంమంత్రి అనిత భేటీ

- తాజా రాజకీయాలతో పాటు.. శాంతి భద్రతలపైన చర్చ
- నేరాల అదుపులో ప్రత్యేక దృష్టి సారించాలని పవన్ సూచన

**అమరావతి, నవంబర్7అక్షరంన్యూస్))**

హోంమంత్రిపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యల అనంతరం ఏపీ రాజకీయాలు వేడెక్కిన క్రమంలో హోంమంత్రి అనిత డిప్యూటి సిఎం పవన్ కళ్యాణత్‌తో భేటీ అయ్యారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనిత మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఫేక్ పోస్టులపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, హోం శాఖ తీసుకుంటున్న చర్యలను పవన్ కల్యాణ్‌కు అనిత వివరించారు. చిన్నారులు, మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆడబిడ్డలకు అన్యాయం చేసిన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు అనిత తెలిపారు. జన సంక్షేమం, శ్రేయస్సు

➤ మిగతా 2వ పేజిలో..

## అంతర్జాతీయంగా కొనుగోళ్ల మద్దతులో క్షీణత

- స్వల్పంగా తగ్గుతున్న బంగారం ధరలు



**ముంబై, నవంబర్7 : అక్షరంన్యూస్)**

అక్టోబరులో ఎన్నడూ లేనంత గరిష్ఠస్థాయులకు బంగారం, వెండి ధరలు చేరినా..కొనుగోళ్ల మద్దతు లేకపోవడంతో మెల్లగా దిగి వస్తున్నాయి. అయితే పెరిగనప్పుడు ఉన్న దూకుడు దిగి రావడంలో కనిపించచడం లేదు. దీంతో బంగారం ఇప్పటికీ కరీదైనదిగానే ఉంది. అంతర్జాతీయంగా, దేశీయంగా గిరాకీ తగ్గడంతో బంగారం, వెండి ధరలు కొంతమేర దిగి వచ్చాయి. డాలర్ విలువ ఎన్నడూ లేనంత గరిష్ఠస్థాయి అయిన రూ.84.30కు చేరింది. మనదేశం బంగారం దిగుమతులకు పూర్తిగా దిగుమతులపైనే ఆధారపడి ఉన్నందున, డాలర్ల రూపేణానే అంతర్జాతీయంగా కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఫలితంగా ఇతర దేశాల్లో బంగారం ధరలు బాగా తగ్గినా, మనదేశంలో ఆ మేర ప్రయోజనం మన కొనుగోలుదార్లకు ఉండటం లేదు. అంతర్జాతీయ విపణిలో ఔన్సు (31.10 గ్రాములు) బంగారం ధర బుధవారం ఒక్కరోజే 75 డాలర్ల మేర తగ్గి 2660 డాలర్లకు చేరింది. ఫలితంగా హైదరాబాద్ బులియన్

➤ మిగతా 2వ పేజిలో..

## ఉద్యోగ నియామకాల ఎంపిక ప్రక్రియ

**మొదటిపేజీ తరువాయి..** చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. జస్టిస్ హ్రిషికేశ్ రాయ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ మనోజ్ మిశ్రా బెంచ్ ఈ తీర్పును వెలువరించింది. 2008లో కె.మంజుశ్రీ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బెంచి సమర్థించింది. ఆ కేసు తీర్పు సరైనదని.. దానిని తప్పు అని చెప్పడానికి అవకాశం లేదని పేర్కొంది. 'ప్రభుత్వాలు నియామక పక్రియకు ముందే నిబంధనలు సిద్ధం చేసి ఆ తర్వాతే అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించాలి. చివరికి ఖాళీలను పూరించిన తర్వాత ఆ పక్రియ ముగుస్తుంది. నిబంధనలు మార్చొచ్చని ముందుగానే చెబితే పర్వాలేదు. నియామక పక్రియ నిబంధనలు ఎవరికి నచ్చినట్లు వారు మార్చడానికి వీల్లేదు. కచ్చితంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కు అనుగుణంగా ఉండాల్సిందే. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలి. మధ్యలో నిబంధనలు మార్చి అభ్యర్థులను ఇబ్బందిపెట్టరాదు.' అని ధర్మాసనం పేర్కొంది.

### బెంగళూరులో బ్రిటన్
## మాజీ ప్రధాని సందడి

**మొదటిపేజీ తరువాయి..** కాఫీ షాప్‌లో కాఫీ డేట్‌ను ఆస్వాదించారు. ఇద్దరూ టేబుల్ వద్ద కాఫీని ఎంజాయ్ చేస్తూ సరదాగా కబుర్లు చెప్పుకుంటూ కనిపించారు. ఆ సమయంలో కాఫీ షాప్‌కు వెళ్లిన స్థానికులు రిషి సునాక్ జంటను చూసి థ్రిల్ అయ్యారు. వారితో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. కాగా, రిషి సునాక్ 2022 నుంచి 2024 వరకు యూకే ప్రధాన మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో రిషి సునాక్ పార్టీ ఓటమి చవి చూసింది. ఇన్ఫోసిస్ సంస్థ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి, సుధామూర్తి కుటుంబం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎంతో విజయవంతంగా ఓ సాఫ్ట్‌వేర్ సంస్థను నడుపుతున్నప్పటికీ సాదాసీదా జీవితాన్ని గడుపుతుంటారు. వీరి కుమార్తే అక్షతా మూర్తి. అక్షత.. రిషి సునాక్‌కు ప్రేమ వివాహం చేసుకుంది. రిషి యూకే ప్రధానిగా ఉన్న సమయంలో అక్షతా మూర్తి బెంగళూరు వీధుల్లో తన తండ్రితో కలిసి షాపింగ్ చేసిన విషయం తెలిసిందే. తండ్రి నారాయణమూర్తి, తల్లి సుధామూర్తి, ఇద్దరు కుమార్తెలు అనౌష్క, కృష్ణతో కలిసి నగరంలోని రాఘవేంద్ర మఠాన్ని సందర్శించారు. అయితే, ఆ టైంలో ఎలాంటి భద్రత లేకుండా సాధారణ పౌరుల్లా అక్కడ మొత్తం కలియతిరగడం అప్పట్లో హాట్‌టాపిక్‌గా మారింది. అంతేకాదు పలు సందర్భాల్లోనూ వీరు సిలికాన్ సిటీలో సందడి చేశారు.

## అంతర్జాతీయంగా కొనుగోళ్ల మద్దతులో క్షీణత

**మొదటిపేజీ తరువాయి..** విపణిలో బుధవారం 10 గ్రాముల మేలిమి (999 స్వచ్ఛత) బంగారం ధర రూ.80,000 కంటే దిగి, రూ.79,100కు పరిమితమైంది. కిలో వెండి ధర కూడా రూ.92,700కు చేరింది. పసిడి ఔన్సు గరిష్ఠంగా అక్టోబరు 30న 2801 డాలర్లకు చేరింది కూడా. ఆ పరిస్థితుల్లో దేశీయంగా 10 గ్రాముల మేలిమి బంగారం ధర రికార్డు స్థాయిలో రూ.82,000కు చేరింది. కిలో వెండి ధర రూ.1.02 లక్షలను అధిగమించింది కూడా. ఫలితంగా దేశీయంగా ఈ లోహాల అమ్మకాలు గణనీయంగా తగ్గాయని బులియన్ సంఘాలు చెబుతున్నాయి. దీపావళి ముందొచ్చే ధన త్రయోదశి సందర్భంగా కూడా బంగారం అమ్మకాలు గతేడాదితో పోల్చుకుంటే 15? తగ్గాయని అంచనా. పాత ఆభరణాలు మార్చుకుని, కొత్తవి కొనుగోలు చేసుకునే వారు పెరిగారని బులియన్ సంఘాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం అంతర్జాతీయ విపణిలోనూ బంగారం, వెండిపై లాభాల స్వీకరణ జరుగుతోంది. అధిక ధరల వద్ద కేంద్రబ్యాంకులు కూడా బంగారం కొనుగోళ్లను నిలిపేశాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తాజా సమీక్షలోనూ వడ్డీరేట్లను 0.25 శాతం తగ్గిస్తుందనే అంచనాల మధ్య, డాలర్‌కు గిరాకీ పెరిగి పుత్తడికి గిరాకీ తగ్గింది. అక్టోబరులోనే డాలర్ సూచీ 3 శాతం రాణించింది. ఫలితంగా పెట్టుబడులు అటు మళ్లుతున్న సూచనలున్నాయి. ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైనందున డాలర్ మరింత బలోపేతం అవుతుందని భావిస్తున్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలను బట్టి పసిడి ధరలు కదలాడే అవకాశం ఉందని, ఔన్సు బంగారం 2600 డాలర్ల స్థాయికి దిగిరావచ్చనే అంచనాలు ఉన్నాయి.

## వ్యాపారానికి కాదు.. గుత్తాధిపత్యానికి వ్యతిరేకం

**మొదటిపేజీ తరువాయి..** విరుద్ధం అన్నారు. మేనేజిమెంట్ కన్సల్టెంట్‌గా నా కెరీర్‌ను ప్రారంభించా. వ్యాపార విజయానికి అవసరమైన అంశాలను అర్థం చేసుకోగలను' అని పేర్కొంటూ సోషల్ మీడియాలో రాహుల్ గాంధీ ఓ వీడియో పోస్టు చేశారు. దేశంలో కొందరు వ్యాపారవేత్తలు గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారని ఇటీవల ఓ ఆంగ్ల వార్తా పత్రికకు రాసిన వ్యాసంలో రాహుల్ పేర్కొన్నారు. మార్కెట్‌ను నియంత్రిస్తున్న అటువంటి శక్తుల వల్ల అనేక వ్యాపారాలు క్షీణించాయని, ఉద్యోగాల సృష్టి కూడా కష్టమయ్యిందని అభిప్రాయపడ్డారు. అనేకమంది యువ వ్యాపారవేత్తలు ఇటువంటి గుత్తాధిపత్యాన్ని చూసి భయపడుతున్నారంటూ వ్యాఖ్యానించారు. దీనిపై భాజపా నుంచి విమర్శలు వ్యక్తం కావడంతో రాహుల్ దీనిపై వివరణ ఇచ్చారు.

## పవన్ కళ్యాణ్‌తో హోంమంత్రి అనిత భేటీ

**మొదటిపేజీ తరువాయి..** కోసం ప్రతిక్షణం శ్రమించే ప్రజా ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వమని నేతలు చర్చించుకున్నారు. తానూ ఫేక్ పోస్టు బాధితురాలినంటూ అంటూ అనిత పవన్ కల్యాణ్‌తో అన్నారు. తన కూతురు కన్నీరు చూసే తాను ఇటీవల కొన్ని వ్యాఖ్యలు చేశానని పవన్ వెల్లడించారు. ఈ క్రమంలో హోం మంత్రి అనిత ఆసక్తికర పోస్ట్ చేశారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ తో మార్యదపూర్వకంగా సమావేశమైనట్లు పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, హోంశాఖ తీసుకుంటున్న చర్యలను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. చిన్నారులు, మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ఆడబిడ్డలకు అన్యాయం చేసిన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించేలా గట్టి చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారన్నారు. జన సంక్షేమం, శ్రేయస్సు కోసం ప్రతిక్షణం పరిశ్రమించే ప్రజా ప్రభుత్వం తమ కూటమి ప్రభుత్వం అంటూ అనిత పేర్కొన్నారు. ఇటీవల పిఠాపురం పర్యటనలో రాష్ట్రంలో జరుగుతున్న హత్యలు, అత్యాచారాలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో హోం మంత్రి బాధ్యత వహించాలని.. మరింత కఠినంగా వ్యవహరించాలంటూ పవన్ కల్యాణ్ సూచించారు. అయితే.. ఈ వ్యాఖ్యలపై స్పందించిన హోంమంత్రి అనిత.. దీనిని తాను పాజిటివ్‌గా తీసుకుంటున్నానని చెప్పారు.. హోంమంత్రిగా తాను ఫెయిల్ అని పవన్ ఎక్కడా అనలేదని.. పవన్ వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. ఈ క్రమంలోనే.. పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనకు వెళ్లడం.. ఆ తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అవ్వడం.. వెనువెంటనే.. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, హోంమంత్రి అనిత సమావేశం అవ్వడం ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది..

## చట్టం తనపని తాను చేసుకుపోతుంది

**మొదటిపేజీ తరువాయి..** శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ హాట్ కామెంట్స్ చేశారు. రాష్ట్ర ప్రజలు మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చారని అన్నారు. గత ప్రభుత్వం 7 లక్షల 19 కోట్ల రూపాయలు అప్పు చేసి ఇప్పుడు విమర్శలు చేస్తున్నారు.. ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం మీద బావ బావమరిది తప్పుడు ప్రచారు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రత్యక్షంగా రైతుల కోసం ఇప్పటి వరకు రూ. 18 వేల కోట్లు రుణమాఫీ చేశాం.. మిగతా 12 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. బావ బావమరిది తల ఎక్కడ పుట్టుకుంట్టారో అప్పుడు చెప్తుతామని అన్నారు. పేదల పక్షపాతి ప్రభుత్వం కాబట్టి రైతుబంధు కొంచెం ఆలస్యమవుతుందని మంత్రి అన్నారు. తాము ఇచ్చే స్మార్ట్ కార్డు ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకానికి అని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధరణిలో విదేశాల సంస్థలకు ఇచ్చిన భూమిని మళ్ళీ తీసుకొస్తున్నాం.. దేశంలో ఎక్కడ లేనటువంటి కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. తప్పు చేస్తే పేదవాడి సొమ్మును కొల్లగొడితే పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. గుమ్మడికాయ దొంగ అంటే కేటీఆర్ ఎందుకు భయపడుతున్నావో చెప్పాలన్నారు. నీవు ఎందుకు పాదయాత్ర చేస్తున్నావో ప్రజలకు చెప్పాలని తెలిపారు. మనిషిని మనిషిలా గౌరవించని మీరు.. పదవిపోయే సరికి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. చట్టానికి తెలుసు.. ఎప్పుడు, ఎక్కడ ఏమి జరగాలో తెలుసు.. త్వరలో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని మంత్రి పొంగులేటి తెలిపారు. రైతులకిచ్చిన మాటని తుచ తప్పకుండా చేస్తామన్నారు. రైతన్నలకి, నిరుద్యోగులకు ఈ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల వరకు కొత్త పించన్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అన్ని పథకాలు ఇచ్చి తీరుతామని మంత్రి పొంగులేటి తెలిపారు. కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి అనుమాండ్ల ఝాన్సీరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి అలాగే ప్రభుత్వా విప్ రామచంద్రు నాయక్, ఎమ్మెల్యే మురళీ నాయక్, ఎంపీలు, బలరాం నాయక్, కడియం కావ్య పాల్గొన్నారు.

## జైలుకు వెళ్లడానికి నేను సిద్ధమే

**మొదటిపేజీ తరువాయి..** రేవంత్ రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేడు. నువ్వు ఎన్ని వేషాలు వేసినా.. మేం నిన్ను విడిచిపెట్టం. ఆరు గ్యారెంటీలను వదిలిపెట్టం. అప్పుడప్పుడు నువ్వు గోకినట్టు చేస్తే మేం కూడా వివరణ ఇస్తాం ఎందుకంటే ప్రజలకు వాస్తవాలు తెలియాలి. ఇన్ని చెప్పినా కూడా కేసు పెడుతాం అంటే నీ ఇష్టమున్న కేసు పెట్టుకో అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ తేల్చిచెప్పారు. కేటీఆర్ టార్గెట్ అని పేపర్లలో రాస్తున్నారు. ఆరు గ్యారెంటీల అమలు, వడ్ల కొనుగోలు, రైతుబంధు, దళితబంధు, స్కూటీలు ఇచ్చుడు, తులం బంగారం ఇచ్చుడు, గురుకులాలు బాగు చేసే విషయంలో టార్గెట్ ఉండాలి.. టార్గెట్ కేటీఆర్ కాదు. వేస్తే వేసుకో.. నాకేం ఫరక్ పడేది లేదు. ఓ రెండు, మూడు నెలలు జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతా అంటే నాకేం అభ్యంతరం లేదు. మంచిగా పోతా.. యోగా గిగా చేసుకోని ట్రిమ్‌గా వస్తా.. పాదయాత్ర ఎక్కుతా. నేను భయపడేటోని కాదు. ఈ ఉడుత ఊపులకు భయపడను. గాసిప్స్ పక్కకు పెట్టి.. గవర్నమెంట్ మీద దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. ఇకపోతే మెగా కృష్ణారెడ్డి ఇంటి మీదకు ఏసీబీని పంపే దమ్ముందా..? అని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. నీవు మొగోనివే అయితే మెగా కృష్ణారెడ్డి కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నన్ను ఏసీబీ విచారిస్తుందట.. ఏసీబీ ఫుల్ పామ్ తెలుసా రేవంత్ రెడ్డికి.. తెలుసనుకో.. బ్యాగులతో తిరిగినోడికి ఎందుకు తెల్వదు. ఏసీబీ అంటే యాంటీ కరప్షన్ బ్యూరో. ఏసీబీని కరప్షన్‌కు వ్యతిరేకంగా వాడాలి. ఇందులో కరప్షన్ ఏదుంది.. కాకరకాయ ఏదుంది. నేను అడుగుతున్నా చెప్పు. ఫార్ములా–ఈ రేస్ హైదరాబాద్‌లో ఉండాలని చెప్పి హెచ్ఎండీఏ నుంచి రూ. 55 కోట్లు పంపిన మాట వాస్తవం. దాంట్ల నేను ఏమైనా దాచుకుంటినా..? నాకు ఏమైనా వచ్చాయ..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ రేస్ రద్దుతో హైదరాబాద్‌కు నష్టం కలిగించినా రేవంత్ రెడ్డి మీద కేసు పెట్టాలి. హైదరాబాద్ ఇమేజ్ దెబ్బ తీశావు. రేవంత్ రెడ్డిది తెలివితక్కువ నిర్ణయం. ఆగస్టు 25న నరికిండు రేవంత్ రెడ్డి.. 2036 ఒలిపింక్స్‌ను ఇక్కడికి తెస్తడట. ఎంత ఖర్చు అయితదో తెలుసా ఈ సీఎంకు. 2016 ఒలిపింక్స్‌కు రియోలో లక్షా 8 వేల కోట్లు, 2020లో టోక్యోలో 2.9 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. ఈ ఖర్చు మన బడ్జెట్ అంత. ఈ మొగోడు ఒలింపిక్స్ హైదరాబాద్‌లో పెడుతాడట. 50 కోట్లకే ఒర్రుతుండు. నీ ముఖానికి అయితదా..? అంతర్జాతీయ ప్రమాణాతో ఈవెంట్ నిర్వహించడం తెలుసా..? అని కేటీఆర్ నిప్పులు చెరిగారు. చేతనైతే మెగా ఇంజినీరింగ్ మీద పెట్టు కేసు. సుంకిశాలలో గోడ కూలిపోయింది 80 కోట్లు నష్టం వచ్చింది. దమ్ముంటే బ్లాక్ లిస్ట్‌లో పెట్టి మెగా కృష్ణారెడ్డి ఇంటి మీదికి ఏసీబీని పంపు.. ఈస్టిండియా కంపెనీ అన్నావు కదా..? నీవు మొగోనివి అయితే పంపు.. ఏసీబీ కేసు పెట్టు. అవసరమైతే 50 లక్షలతో దొరికిన బ్యాగ్‌మెన్ మీద ఏసీబీ కేసు పెట్టాలి. ఇవాళ రేస్ రద్దు చేయడం కారణంగా జరిగిన నష్టానికి రేవంత్ మీద ఏసీబీ కేసు పెట్టాలి. మేం బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేశాం. మీరు బ్యాడ్ ఇమేజే క్రియేట్ చేస్తున్నాం. హైడ్రా పేరుతో విశ్వనగరం విజన్‌ను దెబ్బతీస్తున్నావ్ అని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు.

## 11 నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత

**హైదరాబాద్, నవంబర్7 :** రాష్ట్రంలో 11 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయారని వివరించారు. అలాగే ఆరు గ్యారెంటీల అమలులో విఫలం అయ్యారని అన్నారు. సంస్థాగతంగా భాజపాను బలోపేతం చేసుకోవాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన అధ్యక్షతన రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సంస్థాగత ఎన్నికల పక్రియపై కార్యశాల నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు, రిటర్నింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో రైతులకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు దివాలా తీశాయని చెప్పారు. భాజపాకు సంస్థాగత ఎన్నికల వ్యవస్థ ఊపిరి అని చెప్పారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. మహిళ, యువత, రైతుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సంస్థాగత ఎన్నికలకు తెలంగాణ బీజేపీ సిద్ధం అవుతుంది.. ఈ నెల 15 వరకు సభ్యత్వ సేకరణ కొనసాగుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. నేటితో మెంబర్ షిప్ డ్రైవ్ చివరి దశకు చేరుకుంది. బూత్ , మండల, జిల్లా కమిటీ ల ఎన్నికలపై మార్గనిర్దేశర నిర్వహించేందుకు సిద్ధమైంది బీజేపీ. బూత్ కమిటీ ఎన్నికల షెడ్యూల్ పై చర్చ నిర్వహిస్తున్నారు ఈ నెల 15 నుండి 25 వరకు బూత్ కమిటీ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర , జిల్లా రిటర్నింగ్ అధికారుల నియామకం జరిగిన విషయం తెలిసిందే. తెలంగాణలో బీజేపీ సభ్యత్వం సుమారు 31 లక్షలు దాటిందని అంచనా వేస్తున్నారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచం లోనే అతి పెద్ద పార్టీ బీజేపీ అన్నారు. రెగ్యులర్ గా సంస్థాగత ఎన్నికల నిర్వహించుకుంటున్న పార్టీ బీజేపీ అని తెలిపారు. తెలంగాణ లో సుమారు 35 లక్షలు చేరుకుందని అన్నారు. ఈ నెల 15 వరకు సభ్యత్వ సేకరణ కొనసాగుతుందన్నారు. వివిధ స్థాయిల్లో బీజేపీ కమిటీల్లో 30శాతం కొత్త వారికి అవకాశం ఇచ్చారని తెలిపారు. బూత్ నుండి జాతీయ స్థాయి వరకు సమర్థులైన వారితో కమిటీ వేసినట్లు వెల్లడించారు. బీజేపీలో కొత్త వారిని చేర్పించాలని, భాగస్వామ్యులను చేయాలన్నారు. ఇతర పార్టీల్లో ఏమి జరుగుతుంది తెలుసు. కుటుంబాల ఆధారంగా నడిచే పార్టీలు అవి. ఆ పార్టీ లకి తరవాత ప్రెసిడెంట్ అవుతారో ముందే చెప్పొచ్చని తెలిపారు. బీజేపీ మాత్రం ప్రజాస్వామ్యంగా ముందుకు వెళ్తుంది? ఎవరైనా పార్టీ లో అధ్యక్షులు కావొచ్చన్నారు. ఇకపోతే తెలంగాణ పరిస్థితి పెనం నుండి పొయ్యి లో పడ్డట్టు అయిందన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతుంది. ఒక కొత్త పెన్షన్ ఇవ్వలేదని మండిపడ్డారు. అప్పులు మాత్రం విపరీతంగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేయాలని కిషన్ రెడ్డి తెలిపారు. ఒక వైపు సంస్థాగత అంశాల పై దృష్టి పెడుతూనే.. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. ప్రజలకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోలు కి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లు, మధ్య దళారులతో కుమ్మక్కు అయ్యి రైతులకు నష్టం కలిగిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ పనులు మాత్రం జరగడం లేదన్నారు. ఇక్కడ ఇచ్చిన హామీలు అమలు చేసినట్టు మహారాష్ట్రలో దుర్మార్గంగా ప్రకటనలు ఇచ్చుకుంటున్నారు

## కుటుంబ సర్వేను విజయవంతం చేయండి

➤ **మొదటి పేజి తరువాయి**

ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా కూడా పాల్గొన్న ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. ఈ సర్వేకు సంబంధించి ఇంటింటి వివరాలను సేకరించి స్టిక్కరింగ్ చేసే పక్రియ రేపటితో పూర్తవుతుందని, ఈ నెల 9 నుండి అసలు సర్వే మొదలవుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలకు నియమితులైన ప్రత్యేకాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సర్వే జరుగుతున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించడంతో పాటు జిల్లా కలెక్టర్లు, సర్వే నోడల్ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. సేకరించిన వివరాలను కంప్యూటరైజ్ చేయడానికి సుశిక్షితులైన డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. దేశంలోనే ప్రథమంగా చేపట్టిన ఈ ఇంటింటి కుటుంబ సర్వే పక్రియని రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. ఈ సర్వేలో ప్రతీ ఒక్క కుటుంబం పాల్గొనేలా ప్రతీ రోజూ ప్రజలను ఛైతన్యపర్చేలా విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. ఏ ఇంటిని కూడా వదలకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు.

# పాపాల చిట్టాను ప్రజలు మరవలేదు

**చంద్రబాబు రాకతో నేరాలకు అడ్డుకట్ట**

**మంత్రి అనగాని సత్యప్రసాద్**

అమరావతి, నవంబర్ 7(అక్షరంన్యూస్)

తన హయాంలో జరిగిన నేరాలు, ఘోరాలు గురించి కప్పిపుచ్చుకుని, ఇప్పుడు జగన్ నీతులు వల్లిస్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. జగన్ తన పాపాలను కప్పిపుచ్చుకోలేరని అన్నారు. కళ్లుండి చూడలేని కబోధిలా వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మంత్రి అనగాని మండిపడ్డారు. చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వ పాలనలో మహిళలపై 25 శాతం మేర నేరాలు తగ్గాయని గురువారం అమరావతిలో ఆయన వివరించారు. మరి ఈ విషయం కనిపించడం లేదా? అంటూ మాజీ సీఎం వైఎస్ జగన్‌ను మంత్రి అనగాని సత్య ప్రసాద్ సూటిగా ప్రశ్నించారు. మీ పాలనలో ప్రతి 8 గంటలకు ఒక రేప్, ప్రతి గంటకు ఇద్దరు మహిళలపై లైంగిక దాడులు జరిగేవని గుర్తు చేశారు. ఇది వాస్తవం కాదా జగన్? అంటూ మంత్రి అనగాని బల్లగుద్ది ప్రశ్నించారు. వ్యక్తిత్వ హననం చేయడంలో నిన్ను మించిన వాడు ప్రపంచంలోనే లేడంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. చివరకు తల్లిని, చెల్లిని సైతం ఈ జగన్ రెడ్డి వదల లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అసభ్య పోస్టింగులు, సమాజాన్ని విధ్వంసం చేసే పోస్టులు పెట్టిన వారిని చట్టబద్ధంగా అరెస్ట్ చేయడం చీకటి రోజులైతే... నీ పాలనలో పెట్టిన వేల కొద్ది అక్రమ కేసులను ఏమనాలి? జగన్ రెడ్డి అంటూ మంత్రి అనగాని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీల నేతలను నరికి చంపించిన నీవు శాంతిభద్రతలు గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అభివర్ణించారు.

# జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ కు వేదిక కానున్న వైరా సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం..

**ఏర్పాట్లను పరిశీలించిన జోనల్ ఆఫీసర్ కొప్పుల స్వరూప రాణి...**

**- వైరా బాలికల గురుకులంలో పలు కమిటీలకు సంబంధించిన ప్రిన్సిపల్ మరియు సిబ్బందికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు...**

**స్పోర్ట్స్ మీట్ కు సంబంధించిన పలు**

వివరాలను వెల్లడించిన జోనల్ ఆఫీసర్...

ఖమ్మం/ వైరా నవంబర్ 7 (అక్షరంన్యూస్)

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుండి 14 వరకు జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ వైరా సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో నిర్వహిస్తున్నట్లు 4వ జోన్ (భద్రాద్రి జోన్ ) జోనల్ అధికారి కొప్పుల స్వరూప రాణి తెలిపారు.

దీనిని పురస్కరించుకొని గురువారం వైరా బాలికల గురుకులంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె పలు వివరాలను వెల్లడించారు. 10వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ 4వ జోన్ లోని భద్రాద్రి మరియు ఖమ్మం జిల్లాలకు సంబంధించిన 14 బాలికల గురుకులాలకు చెందిన సుమారు 1190 మంది విద్యార్థులు ఈ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ క్రీడలు అండర్ 14 , అండర్ 17, అండర్ 19 మూడు విభాగాల్లో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. నాలుగు రోజులపాటు నిర్వహించే ఈ క్రీడల విజయవంతానికి 17 కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. సమత, జిల్లా సమన్వయ అధికారి రాజ్యలక్ష్మి ప్రధానంగా పలు కమిటీలను స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కమిటీలలో ఖమ్మం మరియు భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాల కు సంబంధించిన 14 గురుకులాల ప్రిన్సిపల్స్ తో పాటుగా సీనియర్ అధ్యాపక, ఉపాధ్యాయ




సిబ్బందిని ఆమె ఈ కమిటీలలో నియమించామన్నారు.

విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పూర్తిస్థాయిలో అన్ని సౌకర్యాలను కల్పిస్తూ విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించేలా పలు క్రీడ వేదికలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. విలేకరుల సమావేశానికి ముందుగా ఆమె స్వయంగా పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్మిస్తున్న అథ్లెటిక్స్ లాంగ్ జంప్, హైజంప్, షాట్ పుట్ వంటి స్పోర్ట్స్ కు సంబంధించిన వేదికలను పరిశీలించారు. అదేవిధంగా అండర్ 14, 17, 19 విభాగాల్లో నిర్వహించనున్న కబడ్డీ, కోకో వాలీబాల్, హ్యాండ్ బాల్ వంటి ఆటలకు సంబంధించిన క్రీడా ప్రాంగణాలను కోర్టుల నిర్మాణాలను పరిశీలించారు.

ఈ క్రీడలకు ఓవరాల్ ఇన్చార్జిగా ఫిజికల్ డైరెక్టర్ కె.శ్రీదేవి, టెక్నికల్ మేనేజర్ గా వైరా బాలికల పి ఈ టి వి.విజేత వ్యవహరిస్తున్నారన్నారు.

క్రీడలను నిర్వహించడానికి సుమారు 30 మంది క్రీడా నిపుణులు వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థుల బాగోగులు చూసుకోవడానికి 50 మంది ఉపాధ్యాయులు అదేవిధంగా పలు కమిటీలకు సంబంధించిన 100 మంది సిబ్బంది మొత్తంగా నాలుగు రోజులపాటు వైరా సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల క్రీడా ప్రాంగణంలో సుమారు 1600 మంది పూర్తిస్థాయిలో పాల్గొంటారని జోనల్ అధికారి కొప్పుల స్వరూప రాణి వెల్లడించారు. ఈ ప్రెస్ మీట్ లో జోనల్ అధికారి వెంట జోనల్ సూపరిండెంట్ సంజీవరెడ్డి, ఖమ్మం డీసీఓ రాజ్యలక్ష్మి, స్థానిక ప్రిన్సిపల్ డాక్టర్ డి. సమత, జోనల్ సూపరింటిండెంట్ సంజీవ్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ ఐనాల సైదులు ఉన్నారు. అనంతరం జరిగిన ఏర్పాట్ల పర్యవేక్షణ కమిటీ సమావేశంలో సీనియర్ ప్రిన్సిపల్స్ దేవజ్యోతి ,పద్మావతి, లిల్లీ,చావా జ్యోతి, మైథిలి, స్వరూప, శ్రీలత, విజయ దుర్గ, జి.విజయకుమారి, స్థానిక సూపర్నెంట్ సాయికిరణ్, వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ శివకుమారి, సీనియర్ ఆధ్యాపక ఉపాద్యాయులు, పాషా,బొక్క నాగేశ్వర రావు, మారోజు రమేష్, బోస్, కుసుమ, పి.నాగేశ్వర, ఈశ్వరీ,నిర్మల, రత్నకుమారి, ఫిజికల్ డైరెక్టర్లు,పి ఈ టి లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తకొండ ఆలయ ధర్మకర్తల మండలి నియామకం జరిగేనా..?

**ప్రకటన విడుదలైన.. ముందుకు సాగని నియామకం**

**జనవరిలో వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల జాతర**

**నియామకం చేపట్టాలని పలువురి అభిప్రాయం**

హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 07(అక్షరం న్యూస్):

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి నియామకానికి గ్రహణం ఎప్పుడు వీడుతుందో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. ప్రతి యేడు జనవరి మాసంలో వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతుంటాయి. బ్రహ్మోత్సవాలకు ఇంకా 2 నెలల సమయం మాత్రమే ఉంది. కాని ఇప్పటివరకు ఆలయానికి మాత్రం ధర్మకర్తల మండలిని నియమించలేదు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు ధర్మకర్తల మండలి నియామకానికి సెప్టెంబర్ 2 న నోటిఫికేషన్ జారీ చేశారు. నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుండి 20 రోజుల్లోపు ధర్మకర్తల మండలిని నియమించాల్సి ఉంటుంది. మండలి నియామకానికి నోటిఫికేషన్ జారీ చేసి రెండు నెలలు గడుస్తున్న దేవదాయ శాఖ అధికారులు మాత్రం నియామక ప్రక్రియ ఊసే ఎత్తడం లేదు. దీనిపై ఈవో కిషన్ రావును వివరణ కోరగా దేవదాయ శాఖ అడిషనల్ కమిషనర్ నుండి నియామక ప్రక్రియకు ఎలాంటి ఆదేశాలు రాలేదని సెలవిచ్చారు.



**జనవరిలో బ్రహ్మోత్సవాలు..ఆశావాహుల అసంతృప్తి**

నోటిఫికేషన్ జారీ చేసిన ఇప్పటివరకు ధర్మకర్తల మండలి నియామకం చేపట్టకపోవడంతో ఆశావాహులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. బి.ఆర్.ఎస్ హయాంలో నియమించిన ధర్మకర్తల మండలి పదవీకాలం 2023 నవంబర్ నాటికి ముగిసింది. అప్పటినుండి వీరభద్రుడి ఆలయానికి ధర్మకర్తల మండలిని నియమించలేదు. వీరన్న ఆలయ ధర్మకర్తల మండలి పదవి కోసం భీమదేవరపల్లి మండలంలో తీవ్రమైన పోటీ ఏర్పడింది. తమకు అవకాశం కల్పించాలని పలువురు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. పార్టీ కోసం కష్టపడిన వారికి తప్పకుండా న్యాయం చేస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇస్తున్నట్లు ఈ మేరకు తెలుస్తుంది. జనవరిలో జరగబోయే వీరన్న బ్రహ్మోత్సవాలు ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో నిర్వహించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆలయంలో ధర్మకర్తల మండలి లేకపోవడంతో ఆలయ అధికారులు తమ ఇష్టానుసారంగా పనిచేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఆలయ ప్రతిష్ట దెబ్బతీసే అవకాశం ఉందని, మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయశాఖ అధికారులు స్పందించి వెంటనే ఆలయంలో ధర్మకర్తల మండలి నియమించాలని భక్తులు కోరుతున్నారు.

# ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల పట్టిక, సిటిజన్ చార్ట్, స్టాఫ్ వివరాలు ప్రదర్శించాలి..

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి..

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి

సూపర్వైజర్లు, ఫార్మాసిస్ట్ లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో సమీక్ష చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 7 (అక్షరంన్యూస్)

జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల పట్టిక, సిటిజన్ చార్ట్, స్టాఫ్ వివరాలు ప్రదర్శించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని ప్రేరణ సమావేశ మందిరంలో సూపర్వైజర్లు, ఫార్మాసిస్ట్ లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి సమావేశం నిర్వహించి సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల్లో అందించే సేవలను హెచ్ఎంఐఎస్ పోర్టల్ నందు నమోదు చేసి లక్ష్యాలను సాధించాలని అన్నారు. ప్రణాళిక, కోల్డ్ చైన్ నిర్వహణ, వాక్సిన్ పంపిణి, ఇమ్యూనైజెషన్ షెడ్యూల్, ఏఐఎఫ్ఐ పై అవగాహన కలిగి ఉండాలని ఆమె అన్నారు. ప్రతి గర్భిణీ, చిన్నారిని గుర్తించి సరైన సమయంలో సక్రమంగా టీకాలు అందించి, ప్రతి లబ్ధిదారున్ని యు విన్ పోర్టల్ నందు నమోదు చేయాలని, ఖర్చు అయిన వాక్సిన్



ను ఏ విన్ పోర్టల్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో అన్ని వైద్య ఆరోగ్య కార్యక్రమాలు అమలు తీరు మెరుగుపరచి ప్రజలకు మెరుగైన సేవలు అందించటానికి వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి అన్నారు. అసంక్రమణ వ్యాధులను అరికట్టుటకు పరీక్షలు, చికిత్సలు మెరుగుగా చేయాలని, మందుల పంపిణి విధానంలో లోపం లేకుండా లబ్దిదారులకు అందించాలని, ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్ డేట్ చేయాలని ఆమె తెలిపారు.

అనంతరం డిడిఎం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా నమోదులు చేసే విధానాన్ని వివరించారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. చందునాయక్, డా. రామారావు, సిహెచ్ఓ, హెచ్ఇఓ, పిహెచ్ఎన్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడానికే కులగణనకు ఉపాధ్యాయులు..

**కులగణనకు టీచర్లను వాడొద్దు...**

**ఒక పూటతో చదువు కొనసాగేదెలా..**

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కి వినతి...**




ఖమ్మం/ తల్లాడ నవంబర్ 7 (అక్షరంన్యూస్

ఖమ్మం : రాష్ట్ర ప్రభుత్వం కులగణన కోసం ప్రభుత్వ ఉపాధ్యాయులను ఉపయోగించి ఒక్కపూట బడులు నిర్వహించడం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడానికేనని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఇటికాల రామకృష్ణ

ఆరోపించారు.ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా

ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే చేయడం కోసం ప్రభుత్వ ఉపాధ్యాయులను ఉపయోగించడం, అందుకోసం ప్రాథమిక పాఠశాలలకు ఈనెల 6 నుండి 30 వరకు ఒక్కపూట బడులు నిర్వహించడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా 750 పైగా ప్రాథమిక

పాఠశాల లు ఉన్నాయని,దీనిద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యాబోధన సరిగా అందకపోవడమే కాకుండా ప్రభుత్వ పాఠశాల విద్యపై పెను ప్రమాదం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడానికే కులగణనకు ఉపాధ్యాయులను ఉపయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని మండి పడ్డారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కులగణనకు ఉపాధ్యాయులను ఉపయోగించకుండా ఇతర ఉద్యోగుల ద్వారా కులగణన సర్వే చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివ నాయక్ వంశీ రాకేష్ ప్రతాప్ సునీల్ గణేష్ తదితరులు పాల్గొన్నారు...

## గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి



భద్రాచలం చెక్పోస్ట్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.07/ అక్షరం న్యూస్‌బీ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మత్తు పదార్థాల అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. భద్రాచలం బ్రిడ్జి వద్ద వాహన తనిఖీల కోసం ఏర్పాటుచేసిన చెక్పోస్ట్ ను ఈరోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ విధులలో ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇరవై నాలుగు గంటలు ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని సూచించారు. అక్రమార్జనే ధ్యేయంగా కొంతమంది వ్యక్తులు గంజాయి అక్రమ రవాణా చేస్తూ యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారని అన్నారు. చెక్ పోస్ట్ లో విధులు నిర్వర్తించే అధికారులు సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒరిస్సా, ఛత్తీస్గడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మారుమూల అటవీ ప్రాంతాల నుండి భద్రాచలం మీదుగా తెలంగాణలోకి ప్రవేశించకుండా నిషేధిత గంజాయి రవాణాను అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సీఐ సంజీవ్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్, ఎస్సై విజయలక్ష్మి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## 8 కోట్ల 90 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన.... ఉప ముఖ్యమంత్రి ,ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు..



చింతకాని మండలం నాగులవంచలో పర్యటించి సి.ఆర్.ఆర్. నిధులతో పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన ఉప ముఖ్యమంత్రి..

ఖమ్మం/ తల్లా నవంబర్ 7 (అక్షరంన్యూస్)

రూ. 8 కోట్ల 90 లక్షల వ్యయంతో చేపట్టిన బీ.టీ. రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన చేసారు.గురువారం ఉప ముఖ్యమంత్రి చింతకాని మండలంలో పర్యటించి సి.ఆర్.ఆర్. నిధులు అంచనా వ్యయం 5 కోట్ల 40 లక్షల నిధులతో చేపట్టిన నాగులవంచ తిర్లాపురం ఆర్ అండ్ బి రోడ్డు నుండి చింతకాని వయా తుమ్మలచెరువు బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, నాగులవంచ నుండి తిమ్మినేనిపాలెం తిర్లాపురం క్రాస్ రోడ్డు వరకు 3 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన బి.టి. రోడ్డు పనులకు నాగులవంచ వద్ద శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లిఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ,లి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టి, అగ్రిమెంట్ సమయం లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల పట్టిక, సిటిజన్ చార్ట్, స్టాఫ్ వివరాలు ప్రదర్శించాలి..

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి
- ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి..
- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి
- సూపర్వైజర్లు, ఫార్మాసిస్ట్ లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో సమీక్ష చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 7 (అక్షరంన్యూస్)

జిల్లాలోని ప్రతి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో మందుల పట్టిక, సిటిజన్ చార్ట్, స్టాఫ్ వివరాలు ప్రదర్శించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని ప్రేరణ సమావేశ మందిరంలో సూపర్వైజర్లు, ఫార్మాసిస్ట్ లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల్లో అందించే సేవలను హెచ్ఎంఐఎస్ పోర్టల్ నందు నమోదు చేసి లక్ష్యాలను సాధించాలని అన్నారు. ప్రణాళిక, కోల్డ్ చైన్ నిర్వహణ, వాక్సిన్ పంపిణి, ఇమ్యూనైజషన్ షెడ్యూల్, ఏఐఎఫ్ఐ పై అవగాహన కలిగి ఉండాలని ఆమె అన్నారు. ప్రతి గర్భిణీ, చిన్నారిని గుర్తించి సరైన సమయంలో సక్రమంగా టీకాలు అందించి, ప్రతి లబ్ధిదారున్ని యు విన్ పోర్టల్ నందు నమోదు చేయాలని, ఖర్చు అయిన వాక్సిన్ ను ఏ విన్ పోర్టల్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో అన్ని వైద్య ఆరోగ్య కార్యక్రమాలు అమలు తీరు మెరుగుపరచి ప్రజలకు మెరుగైన సేవలు అందించటానికి వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి అన్నారు. అసంక్రమణ వ్యాధులను అరికట్టుటకు పరీక్షలు, చికిత్సలు మెరుగుగా చేయాలని, మందుల పంపిణి విధానంలో లోపం లేకుండా లబ్దిదారులకు అందించాలని, ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్ డేట్ చేయాలని ఆమె తెలిపారు. అనంతరం డిడిఎం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా నమోదులు చేసే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. చందునాయక్, డా. రామారావు, సిహెచ్ఓ, హెచ్ఇఓ, పిహెచ్ఎన్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 8 కోట్ల 90 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన.... ఉప ముఖ్యమంత్రి ,ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు..

**చింతకాని మండలం నాగులవంచలో పర్యటించి సి.ఆర్.ఆర్. నిధులతో పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన ఉప ముఖ్యమంత్రి..**



ఖమ్మం/ తల్లా నవంబర్ 7 (అక్షరంన్యూస్)

రూ. 8 కోట్ల 90 లక్షల వ్యయంతో చేపట్టిన బీ.టీ.

రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన చేసారు.

గురువారం ఉప ముఖ్యమంత్రి చింతకాని మండలంలో పర్యటించి సి.ఆర్.ఆర్. నిధులు అంచనా వ్యయం 5 కోట్ల 40 లక్షల నిధులతో చేపట్టిన నాగులవంచ తిర్లాపురం ఆర్ అండ్ బి రోడ్డు నుండి చింతకాని వయా తుమ్మలచెరువు బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, నాగులవంచ నుండి తిమ్మినేనిపాలెం తిర్లాపురం క్రాస్ రోడ్డు వరకు 3 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన బి.టి. రోడ్డు పనులకు నాగులవంచ వద్ద శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లిఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ,లి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టి, అగ్రిమెంట్ సమయం లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ న్యాల్కల్ మండల నూతన కమిటీ ఎన్నిక

జహీరాబాద్ / నాల్కల్ / నవంబర్ 07 / అక్షరం న్యూస్




న్యాల్కల్ మండల టిఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ని ఎంపీపీ ఎస్ నెల్కల్ పాఠశాలలో జరిగిన కార్య క్రమంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఎన్నికల అధికారిగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మొహమ్మద్ సమ్మియుద్దీన్ మరియు ప్రశాంత్ కుమార్ వ్యవహరించారు. ఎన్నికల పరిశీలకులుగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్యామ్ మరియు జిల్లా కమిటీ సభ్యులు సిరాజుద్దీన్ విట్టల్ యాదయ్య న్యాల్కల్ టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులుగా వి వెంకటేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా బి విజయకుమార్ ఉపాధ్యక్షులుగా జోనలే యాదయ్య కోశాధికారిగా షేక్ మహబూబ్ ఎన్నికయ్యారు కార్యదర్శులు ఎన్నుకోవడం జరిగింది. ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ గా మోహన్ వివో టి టి కన్వీనర్ గా ప్రసాద్ ఎన్ ఎఫ్ డబ్ల్యూ టి కన్వీనర్ గా పార్వతి శ్వేత ఎన్నికయ్యారు కార్యదర్శులుగా నాందేవ్ జావిద్ వీరేష్ మైపాల్ సుధాకర్ ద్రాణాచారి రాజు శ్రీకాంత్ పరుశురాం లక్ష్మి మౌనిక ప్రవళిక అవినాష్ రవి కిరణ్ చాంద్ పాషా ఆన్సర్లు ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార కోసం నికార్సుగా పోరాడే సంఘం టీఎస్ యుటిఎఫ్ అలాంటి పోరాట సంఘానికి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా అవకాశం ఇచ్చినందుకు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు అలాగే మండలంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని అందుకోసం నాల్కల్ మండల ఉపాధ్యాయులు టీఎస్ యుటిఎఫ్ పక్షాన నిలబడి సహకరించాలనివిజ్ఞప్తి చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు బిఆర్ఎస్ నాయకులు



సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 7 / అక్షరం న్యూస్

జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో

గురువారం జహీరాబాద్ శాసనసభ్యులు శ్రీ కోనింటీ మాణిక్ రావు జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ పిఏసిఎస్ చైర్మన్ మచెందర్

హుగ్గెల్లి గ్రామానికి చెందిన సతీశ్ కుమార్ కి రూ.36,000/- మిర్జపుర్ గ్రామానికి చెందిన ముకీం అహ్మద్ రూ.12,000/- లబ్ధిదారులకు

అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరియు మండల పార్టీ అధ్యక్షులు,నాయకులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజి ఎంపీటీసీ రాములు,నాయకులు దత్త రెడ్డి ,ఇమ్రాన్ ,చిన్న రెడ్డి ,విజయ్ రాథోడ్,మోహన్ రాథోడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సిడిఎంఏ ఆదేశాలు బేఖాతరు చేసిన ఆర్డిఎంఏ



మున్సిపల్ కార్యాలయంలో సరైన పద్ధతిలో జరగని విచారణ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన : యెర్రా కామేష్ భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.07/ అక్షరం న్యూస్‌బీ కొత్తగూడెం మున్సిపాలిటీలో వారాంతపు సంత టెండర్లలో జరిగిన అవకతవలపై గురువారం కార్యాలయంలో జరిగిన విచారణ ప్రక్రియ సరైన పద్ధతిలో జరగలేదని సిడిఎంఏ ఆదేశాలను ఆర్డిఎంఏ బేఖాతరు చేశారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. విచారణ సంధర్భంగా మున్సిపల్ కార్యాలయంలో హాజరైన యెర్రా కామేష్ మాట్లాడుతూ టెండర్ల విచారణకు స్వయంగా ఆర్డిఏంఏ వెళ్లి విచారణ చేయాలని సిడిఎంఏ నుండి లిఖిత పూర్వకంగా ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఆర్డిఎంఏ తన కార్యాలయ సిబ్బందిని విచారణకు పంపించారని తెలిపారు. విచారణ మున్సిపల్ కార్యాలయంలో సరైన పద్ధతిలో జరగలేదని, దీనిపై మళ్లీ సిడిఎంఏకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. విచారణకు ఆర్డిఎంఏ గైర్హాజరుకు అతనిపై కూడా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ నిధులు, కార్యాలయానికి వచ్చే ఆదాయం దుర్వినియోగం కాకుండా ఉండేందుకు, అవినీతిపరుల ఆటలకు అడ్డుకట్ట వేసేందుకు, ఈ ప్రొక్యూర్మెంట్ ద్వారా కాకుండా అక్రమ పద్ధతిలో జరిగిన సంత టెండర్ అంశంపై పోరాడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సాధిక్ పాషా పాల్గొన్నారు.

## ఆదివాసీ ప్రజల సంక్షేమానికి జిల్లా పోలీసుల కృషి

**ఆళ్లపల్లి మండల పరిధిలోని బూస్రాయి గుత్తికోయ గ్రామాన్ని సందర్శించిన ఆళ్లపల్లి పోలీసులు**

**కొత్త వ్యక్తులు గ్రామంలోకి ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలి టేకులపల్లి : సీఐ సురేష్**



భద్రాద్రి జిల్లా/ ఇల్లందు /నవంబర్.07/ అక్షరం న్యూస్‌బీ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఆళ్లపల్లి మండల పరిధిలోని బూస్రాయి గుత్తికోయ గ్రామాన్ని గురువారం ఆళ్లపల్లి పోలీసులు సందర్శించారు. వలస ఆదివాసి ప్రజలు నివసిస్తున్న ఈ గ్రామంలో మలేరియా, డెంగ్యూ లాంటి విష జ్వరాలు ప్రబలుతున్నాయని సమాచారాన్ని తెలుసుకొని అక్కడ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు పలు రకాల వైద్య పరీక్షలు చేయించి, ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగిందని టేకులపల్లి సిఐ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామంలోకి ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు. వలస ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధికి కోసం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సారథ్యంలో ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటామని సూచించారు. వైద్య పరీక్షల అనంతరం కొంతమందిని తదుపరి పరీక్షల కోసం టేకులపల్లి రావాల్సింది కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి ఎస్సై రితీష్ మరియు టి ఎస్ ఎస్ పి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు..

## విద్యుత్ - ఖమ్మం విద్యుత్తు ఆఫీసులో




మీటింగ్ హాలు ,అదనపు గదులు నిర్మించాలి...

సీఎండి వరుణ్ రెడ్డి కి వినతి పత్రము అందజేసిన టిజియుఈఈయు - సీఐటీయూ కంపెనీ కార్యదర్శి ఎం.ప్రసాద్

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 7 (అక్షరంన్యూస్)

ఖమ్మం : విద్యుత్ ఖమ్మం ఎస్సీ (%ాజు%) కార్యాలయములో, మీటింగ్ హాలు నిర్మించాలని , ఇరుకు గదులలో సిబ్బంది పని చేయవలసి వస్తుందని , అదనపు గదులు నిర్మించాలనీ , మధిర , కుసుమంచి , వైరా , తల్లాడ లో రెవిన్యూ కార్యాలయలు ఏర్పాటుచేసి అనేక సంవత్సరాలు గడుస్తున్న సొంత భావనాలు లేవు , వాటిలో కార్యాలయాలు నిర్మించాలని , విద్యుత్తు ఆస్తులుచాలాచోట్ల ఆక్రమణకు గురవుతున్నాయని , ఆస్తుల బౌండరీ చుట్టూ పెన్షన్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగినది . అలాగే కార్మిక సమస్యలు పరిష్కరించాలి . వీటితో పాటు జూనియర్ లైన్మెన్లు / జూనియర్ అసిస్టెంట్లు పోస్టులు భర్తీ చేయాలని , సబ్ స్టేషన్ ల లో ఖాళీ పోస్టులు భర్తీ చేసి ఫోర్ ప్లస్ వన్ చేయాలని , అన్ యూజ్డ్ (అన్యూస్డ్ ) పోస్టులు నింపాలని , ఆర్టిజన్ కన్వర్షన్ చేయాలని , పీస్ రేటు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని , సంస్థలో మ్యూచువల్ / రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్లు చేయాలని , జూనియర్ అసిస్టెంట్ , సీనియర్ అసిస్టెంట్ , జేఏవోలకు ట్రైనింగ్ ఇప్పించాలని కోరుతూ విద్యుత్ శాఖ సీఎండివరుణ్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.

## కులగణన సర్వేను జయప్రదం చేయండి ..

**. అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, చిలకల వెంకట నరసయ్య చిత్తారు సింహాద్రి యాదవ్**




.ఖమ్మం/ తల్లాడ నవంబర్ 7 (అక్షరంన్యూస్)

ఈనెల ఆరవ తారీకు నుండితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని, ముఖ్యంగా బీసీలుయొక్క స్థితిగతులు జనాభా వివరాలు పూర్తిగా తెలియడం ద్వారా రాజ్యాంగం నుండి సంక్రమించే హక్కులు అధిక జనాభా గలిగిన బీసీలకు వచ్చే అవకాశం ఉందని, కావున అధికారులకు సహకరించవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. ఈరోజు అఖిలభారత యాదవ మహాసభ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 2014 ఆగస్టులో చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వే ద్వారా బీసీల శాతం 61% ఉన్నదని తేలింది. కానీ దాన్ని గత ప్రభుత్వం ఆ సర్వే ని బయటపెట్టకుండా బీసీలకు రావాల్సిన హక్కులను రాకుండా అణగదొక్కడం జరిగిందని,బీసీల జనాభా ఎక్కువ ఉన్నదని తెలిస్తే హక్కుల కోసం పోరాటం చేస్తారని, వెనుకబడిన వర్గాలకు అన్యాయం చేయడం జరిగింది అని, ఆ విధంగా కాకుండా ఈసారి చేపట్టి కార్యక్రమం నిష్పక్షపాతంగా, ఉండాలని, సర్వే వివరాలను వెంటనే అధికారికంగా ప్రభుత్వం ప్రకటించాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్వే ఆధారంగా బీసీలకు రాజ్యాంగ అధికారం కలిగించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేకంగా యాదవులు సర్వే ఫారం కులం(7)లో యాదవ్ అని వ్రాయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఎన్ ఎస్ టి ( సంచార జాతులు) సర్టిఫికెట్లు యాదవులకు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ నాయకులు పొదిల సతీష్, సత్తి వెంకన్న యాదవ్, వాగదాని కోటేశ్వరరావు పొదిలి భూపతి, కంకు వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కురుమ కులస్తులు కుల గణన సర్వే లో కురుమ అని వ్రాయించండి



**కురుమ కులస్తులు కుల గణన సర్వే లో తప్పకుండా కురుమ అనే రాయించుకోండి**

**కురుమ యువ చైతన్య సమితి జిల్లా కార్యదర్శి రాజన్నల తిరుపతి**

చొప్పదండి /కరీంనగర్,నవంబర్ 7 (అక్షరం న్యూస్ )

తెలంగాణా ప్రభుత్వం నవంబర్ 6 వ తేదీ నుంచి ప్రారంభించిన " కుల గణన సర్వే " లో భాగం గా అధికారులు కురుమ కులస్తుల ఇంటికి వచ్చినప్పుడు కురుమ కులస్తులు అన్ని విషయాలు వివరంగా చెప్పాలి, అలాగే మన కులం పేరు కురుమ కులం అని అదే విదంగా బీసీ -బీ అని రాపించాలని, ప్రతీ ఒక్కరూ మీమీ గ్రామంలలో యువకులు కురుమ సంఘం దగ్గరికి కురుమ కులస్తులను అందరిని పిలిచి వారికి అన్ని వివరాలుచెప్పి, కుల గణన సర్వే అధికారులు వచ్చినప్పుడు ఎలా మన కులం ని రాపించాలో అవగాహన చేపించాలి అని, కొందరు తెలువక కురుమ- గొల్ల ఒక్కటే అనుకుని యాదవ్ అని రాపిస్తారు, అలా రాపించకుండా . జాగ్రత్త పడి, ఈ విషయం అందరికి తెలియ జేయలని కురుమ కురుమ యువ చైతన్య సమితి జిల్లా కార్యదర్శి రాజన్నల తిరుపతి కురుమ కులస్తులను కోరారు

# కొత్తకొండ ఆలయ ధర్మకర్తల మండలి నియామకం జరిగేనా..?!

## ప్రకటన విడుదలైన.. ముందుకు సాగని నియామకం -జనవరిలో వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల జాతర -నియామకం చేపట్టాలని పలువురి అభిప్రాయం

**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 07(అక్షరం న్యూస్):**
ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి నియామకానికి గ్రహణం ఎప్పుడు వీడుతుందో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. ప్రతి యేడు జనవరి మాసంలో వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతుంటాయి. బ్రహ్మోత్సవాలకు ఇంకా 2 నెలల సమయం మాత్రమే ఉంది. కాని ఇప్పటివరకు ఆలయానికి మాత్రం ధర్మకర్తల మండలిని నియమించలేదు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు ధర్మకర్తల మండలి నియామకానికి సెప్టెంబర్ 2 న నోటిఫికేషన్ జారీ చేశారు. నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుండి 20 రోజుల్లోపు ధర్మకర్తల మండలిని నియమించాల్సి ఉంటుంది. మండలి నియామకానికి నోటిఫికేషన్ జారీ చేసి రెండు నెలలు గడుస్తున్న దేవదాయ శాఖ అధికారులు మాత్రం నియామక ప్రక్రియ ఊసే ఎత్తడం లేదు. దీనిపై ఈవో కిషన్ రావును వివరణ కోరగా దేవదాయ శాఖ అడిషనల్ కమిషనర్ నుండి నియామక ప్రక్రియకు ఎలాంటి ఆదేశాలు రాలేదని సెలవిచ్చారు.

**జనవరిలో బ్రహ్మోత్సవాలు..ఆశావాహుల అసంతృప్తి**
నోటిఫికేషన్ జారీ చేసిన ఇప్పటివరకు ధర్మకర్తల మండలి నియామకం చేపట్టకపోవడంతో ఆశావాహులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. బి.ఆర్.ఎస్ హయాంలో నియమించిన ధర్మకర్తల మండలి పదవీకాలం 2023 నవంబర్ నాటికి ముగిసింది. అప్పటినుండి వీరభద్రుడి ఆలయానికి ధర్మకర్తల మండలిని నియమించలేదు. వీరన్న ఆలయ ధర్మకర్తల మండలి పదవి కోసం భీమదేవరపల్లి మండలంలో తీవ్రమైన పోటీ ఏర్పడింది. తమకు అవకాశం కల్పించాలని పలువురు స్థానిక



ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. పార్టీ కోసం కష్టపడిన వారికి తప్పకుండా న్యాయం చేస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇస్తున్నట్లు ఈ మేరకు తెలుస్తుంది. జనవరిలో జరగబోయే వీరన్న బ్రహ్మోత్సవాలు ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో నిర్వహించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆలయంలో ధర్మకర్తల మండలి లేకపోవడంతో ఆలయ అధికారులు తమ ఇష్టానుసారంగా పనిచేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఆలయ ప్రతిష్ట దెబ్బతీసే అవకాశం ఉందని, మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయశాఖ అధికారులు స్పందించి వెంటనే ఆలయంలో ధర్మకర్తల మండలి నియమించాలని భక్తులు కోరుతున్నారు.



# ముందస్తుగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 07(అక్షరం న్యూస్)**
ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో శాసనసభ్యులు , బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ , ప్రజా నాయకుడు చింతకుంట విజయరమణ రావు కి జన్మదిన సందర్భంగా ముందస్తుగా గ్రామ రైతులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించిన పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ విజ్ఞాన్న ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని పెద్దపల్లి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచేందుకు ఆ భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకున్నారు...ఈ కార్యక్రమంలో కుంచం మల్లయ్య , రాజమల్లు , ప్రభాకర్ , రాజేశం , సురేష్ , రాహుల్ , శ్రీకాంత్ , మల్లయ్య , మహేష్ తదితరులు పాల్గొన్నారు

# గంగారంలో రేవంతన్న జన్మదిన వేడుకలు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు

**మహబూబాబాద్ జిల్లా గంగారం నవంబర్ 7(అక్షరం న్యూస్)**




గంగారం మండలం లోని తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి వారి జన్మదిన వేడుకలు నవంబర్ 8న గంగారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు భారీ కేక్ కట్ చేయబడును తధానంతరం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడును కావున ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అన్ని గ్రామల పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శిలు, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ విభాగం, కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు, బూత్ కమిటీ నాయకులు, పార్టీ ఎన్ రోలర్స్, మహిళ లు, సోషల్ మీడియా వారియర్స్, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, పత్రికా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరూ... కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని పిలుపునిస్తూ..

# విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టిన కారు - తప్పిన పెను ప్రమాదం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -07(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో తెర్లు మద్ది ఎక్స్ రోడ్ వద్ద గురువారం అర్ధరాత్రి ఓ కారు అదుపు తప్పి రోడ్డు పక్కనున్న విద్యుత్ స్తంభాన్ని డీకొట్టింది వివరాల్లోకి వెళితే తెర్లు మద్ది గ్రామానికి చెందిన గడ్డ మీది దేవయ్య ఇటీవల పెద్దురు వద్ద ప్రమాదానికి గురి అయ్యడు. క్షేత గాత్రుడు కి సిద్దిపేట లో చికిత్స తీసుకుంటున్న నేపథ్యంలో. అదే గ్రామనికి చెందిన రాయపు రాజు లక్ష్మణ్ రావు కు చెందిన టీ ఎస్ జీరో ఈ ఎక్స్2828 నెంబర్ గల కారు లో గడ్డమిది రాం చంద్రం, నాగుల నవీన్ ల తో కలిసి దేవయ్య ను సిద్దిపేట వెళ్లి పరమర్శించారు. తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో క్రాస్ రోడ్ వద్ద అతివేగంతో కారు అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని డికోట్టింది.వెంటనే స్పందించిన స్థానికులు విద్యుత్శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో విద్యుత్ సరఫరా నిలిపి వేశారు. కారులో ఉన్నవారు కూడా క్షేమంగానే బయటపడ్డారు.ఎవరి కి ఎటువంటి ప్రమా దం జరకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.ఈ ఘటనపై సెస్ ఏఈ విష్ణు తేజ ను సంప్రదించగా .. కారు డ్రైవర్ నుంచి అపరాధ రుసుం వసూలు చేశామని , స్తంభాన్ని సరిచేసి విద్యుత్ సరఫరా పునరుద్దరించామని తెలిపారు .ప్రమాదానికి గురైన కారు నుజ్జునుజ్జుగా మారింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని జరిగిన ప్రమాదాన్ని పరిశీలించారు కార్ ను పోలీస్ స్టేషన్ కు తరలించారు . ప్రమాదం జరగడానికి గల కారణాలపై ధర్యాప్తు ప్రారంభించారు.

# రైతులు పాడి పెంపకంపై దృష్టి సారించాలి- పశువైద్యాధికారి మల్లేష్

**ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 07(అక్షరం న్యూస్)**



ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామంలో కరీంనగర్ పశు గణాభివృద్ధి సూపర్వైజర్ రాఘవ ఆధ్వర్యంలోపశువులకు అంటు వ్యాధులు రాకుండా గాలికుంటు వ్యాధి టీకాలను మండల పశు వైద్యాధికారి డాక్టర్ మల్లేశం నిర్వహించారు ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ మల్లేశం మాట్లాడుతూ రైతుల వ్యవసాయ తో పాటు పాడి పశువుల పెంపక పై దృష్టి సారించాలని పాడి రైతులకు దూడల పెంపకంపై అవగాహన కల్పించారు. నట్టలనివారణ మందులను, మినరల్ మిక్చర్ పౌడర్ ను అందించారు. గోపాలమిత్ర ద్వారా పశువులకు కృత్రిమ గర్భధారణ ద్వారా ఆడ దూడలు జన్మించే వీర్యం అందుబాటులోకి వచ్చిందిన్నారు. దీని విలువ 600 రూపాయలు ఉంటుందని ప్రభుత్వ రాయితీపై రైతులకు 250 రూపాయలకే అందిస్తున్నామని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు 315 , గర్భకోశ వ్యాధి చికిత్సలు 46, కృత్రిమ గర్భధారణ 4, దూడల నట్ట నివారణ మందులు 36, పశువులకు తాగించారు.ఈ కార్యక్రమంలో గోపాలమిత్రులు ప్రవీన్, ఓదేలు,మహేశ్, పశుసంవర్ధక శాఖ ఆఫీస్ సిబ్బంది ,మునేదర్, స్రవంతి, నాగరాజు , గణేష్,పాడి రైతులు పాల్గొన్నారు.



# చేతి పై టాటూ తో ముఖ్య మంత్రి పై అభిమానం

## వినూత్న రీతిలో జన్మదిన శుభాకాంక్షలు .

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -07(అక్షరం న్యూస్ )**
సహజంగా అభిమానం ఉం టే సంబంధిత వ్యక్తుల బ్యానర్లు, వాళ్ల పేరున అన్నదానం, అనాథలకు ఆర్థికసాయం చేస్తుంటారు. కానీ ఓ కాంగ్రెస్ కార్యకర్త తన అభిమానాన్ని ముఖ్య మంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వినూత్నంగా చాటుకున్నాడు వివరాల్లోకి వెళ్తే....ముస్తాబాద్ మండల పరిధిలోని నామపూర్ గ్రామానికి చెందిన దుద్దెడ భాను ప్రకాష్ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నాడు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని పచ్చ బొట్టు వేయించుకున్నట్లు తెలిపాడు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం లో అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్నాడనీ అన్నారు భగవంతుని ఆశీస్సుల తో కలకాలం జీవించాలని ఆకాంక్షించారు

# సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

## ఎల్కతుర్తి సీఐ పులి రమేష్

**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 07(అక్షరం న్యూస్):**



సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, యువత అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ సూచించారు. సైబర్ జాగృక్తా దివస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని గట్ల నర్సింగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు, యువత అపరిచిత వ్యక్తులతో బ్యాంకు వివరాలు పంచుకోవద్దని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, ఫోన్ లలో ఓటిపి, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీ లను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్ లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు డయల్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, పాఠశాల వ్యవహారాల ఇంచార్జ్ రణధీర్, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసోసియేషన్)పై అందరికీ అవగాహన ఉండాలి



## ఎస్ ఐ గణేష్

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -07(అక్షరం న్యూస్ )**
సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసోసియేషన్)పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం అని ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్ అన్నారు గురువారం ముస్తాబాద్ మండల పరిధిలో నీ పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మండల వైద్య అధికారిని బత్తుల గీతాంజలి తో కలిసి సి పి ఆర్, ప్రథమ చికిత్స శిక్షణ ను రహదారి వెంటc ఉండే షాప్ కీపర్లు, ఆటో డ్రైవర్ లకు ప్రజలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్బంగా ఎస్ ఐ మాట్లాడుతూ అందరికీ సిపిఆర్ ప్రక్రియ పై అవగాహన కల్పించే ప్రయత్నంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే బాధ్యతగా స్పందించి తోటి వ్యక్తుల ప్రాణాలను కాపాడి ప్రాణ దాతలు కావాలని కోరారు రోడ్డు పై వాహనాలు నడిపే క్రమంలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి వాహన దారులు ప్రమాదాలు జరిగిన వెంటనే బాధ్యతగా స్పందించి 108 అంబులెన్స్ కి గాని డయల్ 100 గాని సమాచారం ఇవ్వాలని, సకాలంలో దగ్గరలోని హాస్పటల్ కి తరలించి ప్రాణాలను కాపాడాలని కో రారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తులకు అకస్మాత్తుగా గుండె పోటు వచ్చినప్పుడు ప్రథమ చికిత్స గా ప్రతి వాహన చోదకులు సి.పి.ఆర్ పైన అవగాహన ఉండాలని అన్నారుఅనంతరం వైద్యు లు గీతాంజలి మాట్లాడుతూ అత్యవసర సమయంలో ఏమి చేయాలో చాలామందికి తెలియదని ఆ గోల్డెన్ అవర్ లో హార్ట్ ఎటాక్ గురైన వారికి సిపిఆర్ ఎంతో ఉపయోగపడుతుందని,హార్ట్ ఎటాక్ వచ్చినసమయంలో సదరు వ్యక్తికి మనం ఇచ్చే ధైర్యం ముఖ్యమని అన్నారు. హార్ట్ ఎటాక్ వచ్చిన సమయంలో ఎలాంటి చికిత్స అందించి క్షతగాత్రులను కాపాడాలో తెలియజేసారుఎవరైనా హార్ట్ ఎటాక్, ఫిట్స్, పాముకాటుకు, కరెంటు షాక్ కు, యాక్సిడెంట్ కు గురైనప్పుడు ఆ అత్యవసర సమయంలో మనము అందించే సి పి ఆర్ శిక్షణ ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడగలం అని అన్నారు. ఎక్కువగా ప్రమాదాలకు గురైన వెంటనే గాయపడ్డ వారికి మానసిక ధైర్యం కల్పించడంకోసం మనం సపోర్ట్ గా వుంటూ ప్రథమ చికిత్స అందించి అంబులెన్స్ కు సమాచారం అందించాలని తెలిపారు ఏర్పాటు చేసిన అవగాహన శిక్షణ కార్యక్రమంలో సి.పి.ఆర్ పైన మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది పోలీస్ సిబ్బంది, ప్రజలు షాప్ కీపర్లు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

# ఆదివారం పేటకు నిధులు కేటాయించండి

### మంత్రికి వినతి పత్రం సమ ర్పించి మాజీ జెడ్పిటిసి



**రామగిరి పెద్దపెల్లి జిల్లా నవంబర్ 07 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం ఆదివారం పేటకు నిధులు కేటాయించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును ముత్తారం మాజీ జెడ్పిటిసి వైదం భారతి వరప్రసాద్ వినతిపత్రం సమర్పించారు. బేగంపేట ఆర్ అండ్ బి రోడ్డు వరకు సిమెంట్ రోడ్డు 30 లక్షలు ఆదివారం పేట ఎస్సీ కాలనీలో కమిటీ హాల్ నిర్మాణం కొరకు 20 లక్షలు ఆదివారం పేట మున్నూరు కాపు సంఘం భవనానికి 30 లక్షలు యాదవ సంఘం భవనానికి 60 లక్షల అలాగే మరికొన్ని సిసి రోడ్లు నిర్మించాలని శ్రీధర్ బాబుకు వినతిపత్రం సమర్పించారు. వారివెంట చింతల కిషన్ రెడ్డి, కన్నూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# నవంబర్ 30 లోగా సీఎంఆర్ రైస్ డెలివరీకి పక్కా పర్యవేక్షణ- అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్-07 అక్షరం న్యూస్**
జిల్లాలో ఖరీఫ్ 2023-24, రబీ 2023-24 సీజన్ కు సంబంధించి పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీని నవంబర్ 30లోగా పూర్తి చేసేలా పక్కా పర్యవేక్షణ ఉండాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సంభందిత అధికారులతో పెండింగ్ లో ఉన్న సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ పై సమీక్షించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి ఖరీఫ్ సీజన్ 2023-24, రబీ సీజన్ 2023-24 సంబంధించి బాకీ ఉన్న సిఎంఆర్ రైస్ డెలివరీ నవంబర్ 30 లోగా పూర్తి చేయాలని అన్నారు. సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. సీ.ఎం.ఆర్.రైస్ బాకీ ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి సిఎంఆర్ రైస్ అప్పగించకపోతే మిల్లర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలోని పౌరసరఫరాల శాఖ అధికారులు, డిప్యూటీ తహసిల్దారులు, ప్రతిరోజు సీఎంఆర్ రైస్ డెలివరీ పక్కగా పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రేషన్ షాపులను రెగ్యులర్గా తనిఖీలు నిర్వహిస్తూ రేషన్ స్టాక్ వివరాలు పరిశీలించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**రామగిరి పెద్దపెల్లి జిల్లా నవంబర్ 07 అక్షరం న్యూస్:**
రామగిరి మండల పరిధిలోని కలవచర్ల, లొంకాకేసరం, రత్నపూర్, నాగేపలి, నావబుపేట, బేగంపేట్, లద్నాపూర్, రాజాపూర్ గ్రామాలలో ఏవో శ్రీకాంత్, ఏపిఎం స్వరూప రాణి గురువారం ఐకేపీ వద్ల కొనుగోలు కేంద్రాలను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని వారి పొలాల్లోనే అరబెట్టుకుని కొనుగోలు సెంటర్లకు తీసుకురావాలన్నారు.దళారీ వ్యవస్థను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఏ ఈ ఓ లు అరవింద్, నవీన్ సిసి లు శంకర్, బాపు, శోభ మరియు కమిటీ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

# మెడిసిన్ విద్యార్థికి ఆర్థిక సహాయం..

### మంత్రి చేతుల మీదుగా చెక్కు అందజేత..



**హుస్నాబాద్ /సిద్దిపేట నవంబర్ 07(అక్షరం న్యూస్ )**
ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బందిపడుతున్న పేదింటి విద్యార్థికి రూ. లక్ష యాభై వేల చెక్కును మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ క్యాంప్ ఆఫీసులో అందజేసి ఉదారత చాటుకున్నారు. హుస్నాబాద్ మండలం బల్లు నాయక్ తండా కి చెందిన లావుడ్య రమేష్ లక్ష్మి దంపతుల రెండవ కుమార్తె లావుడ్య దేవీ సిద్దిపేట జిల్లా మిట్టపల్లి సురభి మెడికల్ కాలేజి లో మెడిసిన్ సీటు సంపాదించి హాస్టల్ ఖర్చుల కొరకు కూలి పని చేసుకుంటున్న ఆమె తల్లిదండ్రులు ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని ఆ గ్రామానికి చెందిన నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే మంత్రి స్పందించి లక్ష యాభై వేల రూపాయల చెక్కును మెడిసిన్ విద్యార్థికి అందజేశారు.

# ఆగాము... ఆపము

### మండల వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణా... ట్రిపుకి రూ.3000 నుండి 4000 వసూలు... పగలు, రాత్రి తేడాలేకుండా యదేచ్ఛగా ఇసుక రవాణా...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపాడు/ నవంబర్-7 అక్షరం న్యూస్/**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణాకు హద్దు అదుపు లేకుండా పోయింది. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతూ, కొంతమంది ట్రాక్టర్ల ద్వారా అక్రమ ఇసుక రవాణా కొనసాగుతుంది. ఇదే తంతు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,బూర్గంపాడు మండల వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణా జోరుగానే కొనసాగుతుంది.బూర్గుంపహాడ్, నాగినేనిప్రోలు రెడ్డి పాలెం గొమ్మూరు, సారపాక బ్రిడ్జి క్రింద, తాళ్ల గొమ్మూరు పరిసర ప్రాంతాల నుండి పగలు, రాత్రులు తేడా లేకుండా నిత్యం ట్రాక్టర్లు, టిప్పర్ లతో అక్రమంగా ఇసుక రవాణా జోరుగానే జరుగుతుంది. అక్రమ ఇసుక రవాణాను అరికట్టే క్రమంలో,బూర్గంపాడు తాసిల్దారి ఆదేశాల మేరకు గత కొది రోజుల క్రితం నాగినేనిప్రోలు గొమ్మూరు, తాళ్ల గొమ్మూరు, సారపాక గోదావరి బ్రిడ్జి కింద రెవిన్యూ వారు జెసిబిలతో ట్రంచ్ కొట్టడం జరిగింది. అయినప్పటికీ, అక్రమ ఇసుక రవాణాకు అలవాటు పడిన కొందరు ఆ ట్రంచులను పూడ్చి వేసి యధావిధిగా ఇసుక రవాణా చేస్తున్నప్పటికీ రెవిన్యూ అధికారాలు మాత్రం వారికేమి పట్టనట్టుగా వ్యవహరించడం పట్ల మండల వ్యాప్తంగా సర్వత్ర విమర్శలు వెలివెత్తుతున్నాయి. పలు పత్రికలతో పాటు సోషల్ మీడియా వేదికగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుందని ప్రచురించినప్పటికీ, రెవిన్యూ వారు తూతూ మంత్రగా ట్రంచులు కొట్టించి చేతులు దులుపుకుంటున్నారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు అక్రమ ఇసుక రవాణాకు అలవాటు పడిన కొందరు వ్యక్తులు ఎటువంటి భయాలు లేకుండా, అధికారులు మమ్మల్ని ఏమి చేయలేరు అనే ధీమాతో యదేచ్ఛగా పట్టపగలు, అర్ధరాత్రిలు ట్రాక్టర్లతో యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణాను కొనసాగిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ కి 3000 నుండి 4000 వరకు వసూలు చేస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఈ అక్రమ ఇసుక రవాణా చేసే వారిలో ప్రముఖంగా, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గొమ్మూరు కు చెందిన వ్యక్తులతో పాటు సారపాక, భాస్కర్ నగర్ ప్రాంతాలకు చెందినవారు కూడా ఈ అక్రమ ఇసుక రవాణాను కొనసాగిస్తున్నారనే ఆరోపణలు కూడా లేకపోలేదు. మరోవైపు రెవెన్యూ వారు పలుమార్లు ట్రంచులు కొట్టించినప్పటికీ వాటిని పూడ్చి అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాణా జరగకుండా ఉన్నతాధికారులు కట్టడి చేయాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.

# విద్యుత్ లైన్‌తో వ్యవసాయ మార్కెట్లో పొంచి ఉన్న ప్రమాదం

### ... పట్టించుకోని ట్రాన్స్కో అధికారులు.... 11 కెవి లైన్‌ను తొలగించండి



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, నవంబర్ 7 అక్షరం న్యూస్ :**
ప్రమాదం ఉందని తెలిసినా ఎవరు పట్టించుకోవడం లేదు మండల కేంద్రంలో పాండవుల గుట్ట వద్ద ఉన్నటువంటి ఏఎంసీ మార్కెట్ యార్డులో చాలా కాలం నుండి కొన్ని అసౌకర్యాలు ఇబ్బంది పెడుతున్న కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతుల ప్రయోజనాల కోసం కేంద్రాన్ని కొన్ని సమస్యల మధ్య కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగా శ్రీరాంపూర్ సబ్స్టేషన్ నుండి మోట్లపల్లి వెళ్లే ఫీడర్ 11 కెవి లైను మార్కెట్ మధ్యలో నుండి పోతూ లారీలకు గాని ట్రాక్టర్లకు గాని ధాన్యం లోడ్ చేసే హమాలీ కార్మికు లు ఇబ్బంది పడుతున్న విషయం పలుమార్లు సంబంధిత ప్రజా ప్రతినిధులకు గాని అధికారులకు కానీ విద్యుత్ సిబ్బంది గానీ పలుమార్లు విన్నవించిన అదేవిధంగా కొనసాగుతుందని దానితో ప్రమాదం ఉంది అని తెలిసిన ఎవరు పట్టించుకోవడం లేదు అని పలువురు రైతులు విమర్శిస్తున్నారు. రాత్రి వేళల్లో సరి అయినటువంటి లైటింగ్ వ్యవస్థ లేకుండా పోయిందని రైతులకు సంబంధించిన వడ్లు గాని బస్తాలు గాని పోతున్నాయని నిర్వాహకులే వైర్లు తీసుకువచ్చి పెట్టిన అధిక ఖర్చుల భారం పడుతుందని సంబంధిత అధికారులు వీటిపై తక్షణమే స్పందించి ఎటువంటి ఇబ్బందులు రైతులకు హమాలీ కార్మికులకు నిర్వాహకులకు ఇబ్బందులు రాకుండా చూస్తారని పలువురు కోరుకుంటున్నారు.

# జూనియర్ ఇన్స్పెక్టర్ సేవలు గణనీయం

### -ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబిరుద్దిన్



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 07 అక్షర న్యూస్:**
జూనియర్ ఇన్స్పెక్టర్ పుట్టపాక రాజయ్య సేవలు గణనీయమని ఆర్జీ-3 ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబిరుద్దిన్ అన్నారు. ఆర్జీ-3 డివిజన్ లో జూనియర్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న పుట్టపాక రాజయ్య ఆర్జీ-2 డివిజన్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సెంటినరీ కాలనీ లోని ఎస్ అండ్ పిసి కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బదిలీ పై వెళ్ళుతున్న జూనియర్ ఇన్స్పెక్టర్ పుట్టపాక రాజయ్య ను ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబిరుద్దిన్ శాలువాతో ఘనంగా సన్మానించారు. బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్స్పెక్టర్ తాడబోయిన లింగయ్య, యాక్టింగ్ జూనియర్ ఇన్స్పెక్టర్ తోట రాజేశం, క్లర్క్ వేముల ధర్మరాజు, జమేదార్లు సంపత్, ఐ.ఓదెన్న, సిబ్బంది కట్కూరి సురేష్, దగ్గుల శ్రీనివాస్, మోరే శ్రీనివాస్, దాసు శ్రీనివాస్, ఆరెల్లి సదానందం, గుత్తికొండ రాజేందర్, అగ్గి నాగరాజు, సిహెచ్.శ్రీనివాస రాజు, ఈదుల వెంకటేశ్వర్లు, గోపతి రమేష్,ఈ.కుమారస్వామి,బైరం సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# బస్సు షెల్టర్ లేక చెట్ల కింద దుకాణాల ముందు కూర్చోవలసి వస్తుంది

### బస్టాండ్ల వద్ద చలిలో బస్సు కోసం వేచి చూస్తున్న ప్రయాణికులు



**-కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, నవంబర్ 7 అక్షరం న్యూస్:**
మండల కేంద్రంలో బస్సు షెల్టర్ లేక దుకాణాల ముందు చెట్ల కింద కూర్చోవాల్సి వస్తుంది. మండలం జిల్లాకు కూత పెట్టుటు దూరంలో ఉన్న పెద్దపల్లి నైట్ హాల్ట్ శ్రీరాంపూర్ వరకు కొన్ని రోజుల వరకు మాత్రమే మెరిపించి ఆ బస్సు బందు కావడంతో ఉదయాన్నే వెళ్లే ప్రయాణికులు ఇబ్బందుల పాలవుతున్నాము అని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీరాంపూర్ నుండి కూనారం వెన్నంపల్లి జాఫరా?న్పేట్ గుర్రంపల్లి రాంపల్లి వంటి గ్రామాల ప్రజలు ఉదయాన్నే శ్రీరాంపూర్ పెద్దపల్లి మార్గం గుండా ఇతర ప్రదేశాలకు వెళ్లాలనుకుంటే బస్సు మాత్రం సుమారుగా 7 గంటల ప్రాంతంలో వస్తున్నదని కొందరికి తెలవకుండా బస్సు ఎల్లప్పుడూ నడుస్తుంది అని అనుకొని ఉదయం 5 గంటలకే వచ్చి బస్టాండ్ల వద్ద చలిలో బస్సు కోసం వేచి చూస్తున్న సంఘటనలు కోకొల్లులుగా ఉన్న సంబంధిత అధికారులు గానీ తాజా మాజీ ప్రస్తుత ప్రభుత్వ గత ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. శ్రీరాంపూర్ మండల కేంద్రంలో కూర్చోవడానికి బస్సు షెల్టర్ లేక చెట్ల కింద దుకాణాల ముందు కూర్చోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కొందరు స్వచ్ఛందంగా తమ సొంత ఖర్చులతో బస్ షెల్టర్ నిర్మిస్తామని ముందుకు వచ్చిన కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం బసేల్టర్ను తాత్కాలికంగా మరమ్మత్తులు చేయకుండా అలానే వదిలేసారని పలువురు విమర్శిస్తున్నారు. కనీసం పెద్దపల్లి జమ్మికుంట, పెద్దపల్లి శ్రీరాంపూర్, సుల్తానాబాద్ శ్రీరాంపూర్, శ్రీరాంపూర్ వయా ఇదిలాపూర్ గోదావరిఖని వంటి బస్సుల యొక్క సమయసారిని బోర్డును చూసి 20 సంవత్సరాలు అయినా గుర్తించడం లేదని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గానీ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు గాని ఆయా గ్రామాల్లో ఉండే నాయకులు గానీ ప్రయాణికుల బాధలను అర్థం చేసుకొని బస్సుల సమయసాన్ని పట్టికను, బస్ షెల్టర్ ను, పెద్దపల్లి బస్సును పునరుద్ధరిస్తారని పలువురు కోరుకుంటున్నారు.

# ప్రమాద భీమా చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు



**ఓదెల/పెద్దపల్లి నవంబర్ 07(అక్షరం న్యూస్)**
ఓదెల మండలం, జీలకుంట గ్రామానికి చెందిన నల్ల శ్రీనివాస్ రెడ్డి మరియు అదే మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన కుందారపు రాజయ్య గార్లు విద్యుత్ ప్రమాదంతో మరణించడంతో విద్యుత్ శాఖ ద్వారా ప్రమాద భీమా కింద తలో 5,00,000 /- లక్షల రూపాయల చెక్కులను విద్యుత్ శాఖ అధికారులతో కలిసి గురువారం రోజున పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు (మొత్తంగా 10,00,000/-) అందించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అధిక దిగుబడిలో రారాజు జీనేక్స్ చిట్టి పొట్టి వంగడాలు



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-**
మండలంలోని కొత్తపల్లి గ్రామంలో అనవేణి మల్లేశం రైతు పొలంలో జీనేక్స్ సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో చిట్టి పొట్టి అనే సన్న రకంపై క్షేత్ర ప్రదర్శన చేయడం జరిగింది.అట్టి అధిక దిగుబడి వచ్చిన పంటను రైతులు పెద్ద ఎత్తున వచ్చి సందర్శించారు.ఈ రకం వంగడాలు ఎత్తు తక్కువ పెరగటం వల్ల రోగాలను తట్టుకొని ,గాలి మరియు వానలకి పడి పోకుండా ఉండటం వల్ల అధిక దిగుబడినిస్తుందని కంపెనీ ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు టీఎస్ ఏం రాజశేఖర్ , ఫీల్డ్ స్టాఫ్ కరుణాకర్,శివకుమార్ మరియు డిస్ట్రిబ్యూటర్ కృష్ణ సాయి ఫెర్టిలైజర్స్ రంగ వినయ్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కల్వర్టుల నిర్మాణాలు నాణ్యతతో చేపట్టండి



**జ్యోతి నగర్ నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
కల్వర్ట్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ 30 వ డివిజన్ మల్లిఖార్జున నగర్ లో నిర్మాణంలో ఉన్న కల్వర్ట్ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజల సౌకర్యార్థం పట్టణ ప్రగతి నిధులతో రూ 12.00 లక్షల వ్యయంతో ఈ కల్వర్ట్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కల్వర్ట్ నిర్మాణం పూర్తి చేసి సాధ్యమైనంత త్వరగా ప్రజలకు ఉపయోగంలోకి తీసుకువస్తామని అన్నారు.ఆనంతరం జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో సింగరేణి ఆర్ జి వన్ కమ్యూనిటి హాల్ లో దివ్యా%శీ%గులకు ఉపకరణాలు పంపిణీకి అర్హులను ఎంపిక చేయడానికి నిర్వహిస్తున్నశిబిరాన్ని మేయర్ సందర్శించారు. అర్హులైన శారీరక వికలాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లను త్వరలో శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో అర్హులైన వారందరికీ పరిమితి లేకుండా ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన వారు సంక్షేమ శాఖకు వెంటనే ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి వేణు గోపాల్ రావు, వికలాంగుల సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ కొట్టె రాజయ్య , ఐ సి డి ఎస్ సి డి పి ఓ అలేఖ్య , వికలాంగుల సమాఖ్య ప్రతినిధులు సంతోష , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయిన హెూం గార్డ్స్ కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూత



**జ్యోతి నగర్ నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ఆరోగ్య సమస్యలతో చనిపోయిన హెూం గార్డ్స్ బి. శ్యామ్ కుమార్ -921, బి. వెంకటేశం -116,కె. నగేష్ -207,ఎం. ఏ ఫెరోజ్ ఖాన్ -667 లకు తెలంగాణ రాష్ట్ర హెూం గార్డ్స్ సంక్షేమ నిధి నుండి ఒక్కొక్కరికి 15 వేల రూపాయల చొప్పున మంజూరైన చెక్ లను రామగుండం పోలీస్ కమిషనర్ సీఎం శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి వారి కార్యాలయంలో హెూంగార్డ్స్ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, హెూంగార్డ్స్ ఆర్ ఐ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఏ లాంటి అనుమతులు లేకపోవడం వల్లనే సిరి ఫంక్షన్ హాల్ కూల్చి వేత





**జ్యోతి నగర్ నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
అడ్డగుంటపల్లి చెరువు వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన సిరి ఫంక్షన్ హాల్ ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కూల్చివసామని రామగుండం కార్పొరేషన్ కమిషనర్ తెలిపారు. ఈ ఫంక్షన్ హాల్ నాలాను ఆక్రమించి కట్టారని ఆయన పేర్కొన్నారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో అనుమతి లేకుండా నిర్మించిన దేనినైనా కూల్చివేస్తామని చెరువులు కుంటలు రోడ్లను ఆక్రమించిన నిర్మాణాలపై సర్వే జరుగుతుందని అన్నారు.

# ప్రగతి ప్రణాళికల రూపకల్పన కోసం సమగ్ర సర్వే

-రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు
-సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలి
-నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలి
-సహకార కేంద్ర బ్యాంక్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు





**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 07 అక్షరం న్యూస్:**
ప్రజల అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం ప్రగతి ప్రణాళికల రూపకల్పన కోసం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు.గురువారం మంథని పట్టణంలోని సత్యసాయి నగర్ లో 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మంథని బ్రాంచ్ నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంథని లో నూతనంగా నిర్మిస్తున్న కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ భవనం పనులు త్వరితగతిన పూర్తిచేసుకుని ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులకు మంత్రి సూచించారు.ప్రజలకు ఇచ్చిన హామీల అమలు దిశగా ప్రభుత్వం క్రమ పద్ధతిలో చర్యలు తీసుకుంటుందని అన్నారు. గ్యారెంటీ లను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్య, ఆరోగ్యశ్రీ పరిధి పది లక్షలకు పెంపు వంటి పథకాలను అమలు చేశామని అన్నారు. రైతులకు 2 లక్షల వరకు ఉన్న రుణాలను పూర్తిగా మాఫీ చేస్తూ 18 వేల కోట్ల పైగా నిధులు నిధులు జమ చేశామని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ నుంచి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సన్న రకం వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించిందని అన్నారు. గతంలో మాదిరిగా మిల్లుల వద్ద రైతులకు ఎటువంటి కోతలు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయడం జరుగుతుందని, 48 గంటల వ్యవధిలో రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. రైతులు కూడా భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యాన్ని ఆరబెట్టుకుని నిర్ణీత తేమశాతం వచ్చిన తరువాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి కోరారు. భవిష్యత్తులో ప్రజల కోసం ప్రణాళికల తయారు చేసేందుకు అంకెలు చాలా అవసరమని , ఇందు కోసం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అమలు చేయడం జరుగుతుందని అన్నారు. హౌస్ లిస్టింగ్ పూర్తి చేసిన తరువాత స్టిక్కర్ వేయని ఇండ్లను గుర్తించి వాటికి గల కారణాలను తెలుసుకుని చర్యలు తీసుకుంటామని అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో ప్రస్తుతం అందుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు గాని, భవిష్యత్తులో అమలు చేసే పథకాలకు ఎటువంటి సంబంధం లేదని, సర్వే వల్ల పథకాలు ప్రజలు కోల్పోతారని కొంతమంది అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని , ఇటువంటి అపోహలను ప్రజలు నమ్మవద్దని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు చైర్మన్ కొండూరి రవీందర్ రావు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి సత్యనారాయణ రావు , మందని బ్రాంచ్ మేనేజర్ ఉదయ శ్రీ, మంథని బ్లాక్ కాంగ్రెస్ తోట తిరుపతి యాదవ్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామటెంకి ప్రభాకర్ వర్ధంతికి హాజరైన సమతా సైనికులు



**జ్యోతి నగర్, నవంబర్ 7: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం కార్పొరేషన్ మేడిపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన రామటేంకి ప్రభాకర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ తమ ఎన్టీపీసీ పట్టణ కమిటీ సభ్యులతో హాజరై ప్రభాకర్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామటెంకి ప్రభాకర్ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమన్నారు. 77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో రాజ్యాంగం కల్పించిన కనీస వైద్యం సదుపాయం కూడా ఈ పాలకులు పేద ప్రజలకు అందించడం లేదన్నారు. ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించకనే ప్రభాకర్ మృతి చెందాడని ఆరోపించారు . ఆర్థిక పరిస్థితి బాగుండి ఉంటే నేడు ప్రభాకర్ బ్రతుకుండి ఉండేవాడని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పేద ప్రజలకు రాజ్యాంగం కల్పించిన కూడు, గుడ్డ , విద్యా, వైద్యం, ఉపాధి మొదలైన సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్రభాకర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ముదిమడుగుల సురేష్, చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతి కుమార్, చింతల శ్రీనివాస్, చందనగిరి కుమార్, జిమ్మిడి శ్రీనివాస్ తోపాటు మృతుని కుటుంబ సభ్యులు రామటెంకి రాకేష్, రామటెంకి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణతో దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ

## హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..-మంత్రి పొన్నం ప్రభాకర్..



**హుస్నాబాద్ /సిద్దిపేట నవంబర్ 07(అక్షరం న్యూస్ )**
కులగణతో దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ దిక్సూచి అని అదేవిధంగా హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.గురువారం రోజున హుస్నాబాద్ మున్సిపాలిటీలో 3,4,5,18 వార్డుల్లో ఒక్కో వార్డుకు 50లక్షల చొప్పున 2 కోట్ల రూపాయలతో రోడ్లు ,మురుగు కాలువల నిర్మాణం తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ శంఖు స్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలోని 20 మున్సిపల్ వార్డుల్లో 50 లక్షల చొప్పున ప్రతి వార్డులలో పనులు చేపట్టడం జరిగిందన్నారు. 3,4,5,10 వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నమని తెలిపారు. హుస్నాబాద్ లో రీడింగ్ రూమ్స్ పేరుతో అన్ని కులాలకు 45 లక్షల చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. బుడగ జంగాలకు కూడా ఇందిరమ్మ పేరు మీద కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. బుడగ జంగాల కాలనీ వద్ద ఇందిరమ్మ విగ్రహం ఏర్పాటు చేసి ఆ చౌరస్తా ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. బుడగ జంగాల కాలని కి అవసరమైన రోడ్లు నిర్మిస్తామని అందుకు సంబంధించిన వాటి వివరాలు సేకరించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. హుస్నాబాద్ పట్టణంలో గాంధీ , అంబేద్కర్ ,నాగరం , కరీంనగర్ చౌరస్తా ల అభివృద్ధికి 50 లక్షల చొప్పున కేటాయించుకున్నామన్నారు. ఎల్లమ్మ చెరువు బండ్ అభివృద్ధికి 18 కోట్ల రూపాయలు టెండర్ ఐపోయి సిద్ధంగా ఉందనీ హుస్నాబాద్ లో పూర్తైన భవనాలు ఏసిపి, ఆర్డీవో , మార్కెట్ , లైబ్రరీ , మున్సిపాలిటీ, కరీంనగర్ 4 లైన్ల రహదారి మొదటి దశకు 75 కోట్లకు కేటాయించడం జరిగిందనీ,150 పడకల ఆసుపత్రి , సర్వాయి పాపన్న గౌడ్ టూరిజం అభివృద్ధి , మహాసముద్రం గండి అభివృద్ధి , ఆర్టీవో ఆఫీస్ స్థలం సేకరించడం జరిగింది.స్టేడియం పనులు ఇలా అన్నిటికీ ఒకేసారి ప్రారంభించుకోవడానికి ముఖ్యమంత్రి లేదా ఉప ముఖ్యమంత్రిని తీసుకొచ్చి ఫౌండేషన్ వేయాలని కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.హుస్నాబాద్ లో వర్షాలకు వరద నీరు ఇళ్లలోకి రాకుండా డ్రైనేజీ సిస్టమ్ ఏర్పాటు చేయడానికి ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామన్నారు.హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు చిరస్థాయిగా గుర్తుండేలా కార్యక్రమాలు చేపడుతున్నారు. వరి ధాన్యం కొనుగోలు ,పత్తి మార్కెట్ కేంద్రాలు ప్రారంభించుకున్నామని తెలిపారు. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయడానికి ఇండస్ట్రియల్ ఎండీ తో కలిసి చౌటపల్లి వద్ద స్థల పరిశీలన చేశామని దాని వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఏదైనా సలహాలు సూచనలు చేయవచ్చని పేర్కొన్నారు.హుస్నాబాద్ ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి నియోజకవర్గ ప్రజల గౌరవాన్ని పెంచుతానని హామీ ఇచ్చారు.తెలంగాణ ఒక రోల్ మోడల్ గా దేశానికి దిక్సూచి లాగ కుల గణన సర్వే జరుగుతుందనీ ప్రజలంతా సహకరించాలని కోరారు.ఈ సర్వే ఎక్స్ రే మాదిరి సమాజం లో ఉన్న రుగ్మతలు తేడాలు తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. హుస్నాబాద్ పట్టణంలో ఎన్యుమరేటర్స్ తో కలిసి ఇంటికి స్టిక్కరింగ్ వేశారు. సమగ్ర కుల గణన ఇంటింటి కుటుంబ సర్వే కి ప్రజలంత సహకరించాలని కోరారు.తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే 10 లక్షల ఆరోగ్య శ్రీ , 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్ ఇస్తున్నామని ఎవరికైనా రాకపోతే అధికారులను సంప్రదించాలన్నారు.మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అందిస్తున్నామన్నారు.వ్యవసాయానికి సంబంధించి 2 లక్షల లోపు రైతు రుణమాఫీ పూర్తైందనీ. 2 లక్షల పైన ఉన్న వారికి కుటుంబ నిర్ధారణ పూర్తైంది పైన డబ్బులు చెల్లిస్తే మిగిలినవి మాఫీ అవుతాయి త్వరలోనే దానికి సంబంధించిన విధి విధానాలు వస్తాయన్నారు. హుస్నాబాద్ పట్టణంలో 2006 లో 8 రేషన్ షాపులు ఉంటే 2024 లో కూడా 8 ఉండడం దురదృష్టకరమన్నారు.ఎంత జనాభా కి ఎన్ని రేషన్ షాపులు ఉండాలని వివరాలు సేకరించాలనీ అధికారులను ఆదేశించారు.హుస్నాబాద్ పట్టణంలో కొత్త రేషన్ షాపులు తీసుకొచ్చి ప్రజల ఇబ్బందులు తొలగిస్తామని హామీ ఇచ్చారు.-కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూహుస్నాబాద్ పట్టణంలో ఎల్లమ్మ చెరువు, మున్సిపల్ కార్యాలయం, లైబ్రరీ బిల్డింగ్, మరియు ఓవర్ అల్ వర్క్ వార్ పుట్టింగ్ లో పూర్తి చేసి ప్రజలకు మంచి సౌకర్యాలు అందించాలని మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మంచి సంకల్పంతో పని చేస్తున్నారన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లాలో పగడ్బందీగా చేపట్టామనీ తెలిపారు. సర్వే కోసం ఇంటింటికి వచ్చే ఎన్యూమారేటర్ అధికారులకు వివరాలు పూర్తిగా అందించాలని సూచించారు. జిల్లాలో 2 లక్షల 36 వేల ఇండ్లు ఉన్నాయనీ గ్రామలు, పట్టణాలలో సర్వే కోసం ప్రత్యేకంగా అధికారులను నియమించామనీ, నవంబర్ చివరి వరకు సర్వే పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న , వైస్ చైర్మన్ ఐలేని అనిత, సిద్దిపేట గ్రంథాలయ కమిటీ చైర్మన్ కేడం లింగమూర్తి ,సింగిల్ విండో చైర్మన్ శివయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ మరియు మున్సిపల్ కౌన్సిలర్లు ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు,పార్టీ శ్రేణులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సమస్యల పరిష్కారం కొరకు కాల్ సెంటర్ ఏర్పాటు

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ధాన్యం సమస్యలపై రైతులు 7995050781 కు ఫోన్ చేయగలరు**



**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -07 అక్షరం న్యూస్**

జిల్లాలో దాన్యం సమస్యల పరిష్కారం కొరకు కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి సమస్యలున్న ఫోన్ నెంబర్ 7995050781 కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేస్తే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు గన్ని సంచులు, లారీల వంటి సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే ఫోన్ నెంబర్ కు 7995050780 సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎన్టీపీసీ మొత్తం 6,400 మెగావాట్ల మేజర్ థర్మల్ ప్రాజెక్ట్‌ల కోసం 80,000 కోట్లు కేటాయింపు

**జ్యోతి నగర్ నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

థర్మల్ పవర్ స్టేషన్లను తగ్గించాలని అనుకుంటున్నా తరుణంలో ఎన్టిపిసి మరోసారి దేశీయ అవసరాల కోసం కొత్త థర్మల్ ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతోంది. ఇందుకోసం ఏకంగా 80 వేల కోట్ల రూపాయలను కేటాయించింది. 6400 మెగావాట్ల థర్మల్ యూనిట్లను వివిధ రాష్ట్రాల్లో నిర్మిస్తోంది.ప్రకటనకు సమాంతరంగా, యొక్క డైరెక్టర్ల బోర్డు మూడు ప్రధాన థర్మల్ ప్రాజెక్టులకు పెట్టుబడులను ఆమోదించింది. ఈ క్రింది ప్రాజెక్టులు రాబోయే సంవత్సరాల్లో భారతదేశ విద్యుత్ సరఫరాను గణనీయంగా పెంచుతాయని భావిస్తున్నారు -1. తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్, ఫేజ్-ఈ విస్తరణ, ఒక్కొక్కటి 800 మెగావాట్ల మూడు యూనిట్లతో, 29,344.85 కోట్ల అంచనా వ్యయం కలిగి ఉంది మరియు తెలంగాణలో పెరుగుతున్న ఇంధన అవసరాలను తీర్చడానికి ఏర్పాటు చేయబడింది.2. నబీనగర్ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్, స్టేజ్-: బీహార్‌లో ఉన్న ఈ ప్రాజెక్ట్ 29,947.91 కోట్ల అంచనా వ్యయంతో 2,400 మెగావాట్లను జోడిస్తుంది, తూర్పు భారతదేశంలో ఇంధన మౌలిక సదుపాయాలను పటిష్టం చేస్తుంది.3. గదర్వారా సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్, స్టేజ్--: ఈ విస్తరణ గ్రిడ్‌కు 20,445.69 కోట్ల అంచనా వ్యయంతో అదనంగా 1,600 మెగావాట్లను అందిస్తుంది, ఇది మధ్యప్రదేశ్‌లో సామర్థ్యాన్ని పెంచుతుంది.



ఈ పెట్టుబడులు కీలక రాష్ట్రాలలో భారీ-స్థాయి థర్మల్ ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వడం ద్వారా భారతదేశ ఇంధన భద్రతను అభివృద్ధి చేయడంలో ఎన్టిపిసి నిబద్ధతకు తార్కాణం గా నిలుస్తోంది లిమిటెడ్ భారతదేశ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి ఛబ్రా థర్మల్ పవర్ ప్లాంట్ నిర్వహణ మరియు నిర్వహణ కోసం రాజస్థాన్ రాజ్య విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్‌తో జాయింట్ వెంచర్ ఒప్పందాన్ని ప్రకటించింది.నవంబర్ 2024లో సంతకం చేయబడిన ఈ ఒప్పందం ఎన్ టి పి సి ప్రభుత్వ యాజమాన్యంలోని థర్మల్ ఆస్తులుగా విస్తరించడంలో గణనీయమైన అభివృద్ధిని సూచిస్తుంది. రాజస్థాన్‌లో ఉన్న ఛబ్రా థర్మల్ పవర్ ప్లాంట్, ఇప్పటికే 2,320 మెగావాట్ల సామర్థ్యాన్ని కలిగి ఉంది, దీనిని స్టేజ్-1గా విభజించారు, ఒక్కొక్కటి 250 మెగావాట్ల నాలుగు యూనిట్లు మరియు స్టేజ్-2లో ఒక్కొక్కటి 660 మెగావాట్ల రెండు యూనిట్లు ఉన్నాయి. మరియు మధ్య కొత్తగా ఏర్పడిన 50:50 కార్యకలాపాలను ఆప్టిమైజ్ చేయడం మరియు ఛబ్రా సౌకర్యం వద్ద సామర్థ్యాన్ని విస్తరించే అవకాశాలను అన్వేషించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కొత్త యూనిట్ల నిర్మాణానికి ఎల్ అండ్ టి సంస్థకు టెండర్ దక్కింది.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**దళారులను నమ్మి మోసపోవద్దు.. సన్నవడ్లకు రూ. 500 బోనస్ చెల్లిస్తాం**

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**



**పెద్దపల్లి రూరల్ నవంబర్ 7 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలం పెద్దకల్వల, పెద్దబొంకూర్, కొత్తపల్లి, మూలసాల, బొజన్నపేట, హనుమంతునిపేట, మారేడుగొండ, గుర్రాంపల్లి, ముత్తారం గ్రామాల్లో సింగిల్ విండో, ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని మద్దతు ధర పొందాలని తెలిపారు. సన్నవడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. ధాన్యంలో తరుగు పేరుతో కోతలు లేకుండా చివరి గింజవరకు ధాన్యం కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో రైతులకు డబ్బులు చెల్లించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ అసత్య ప్రచారాలు నమ్మవద్దని రైతులను కోరారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు చూసుకోవాలని తెలిపారు. రైతుకు అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య తలెత్తినా ఫోన్ చెస్తే స్పందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో పెద్దపల్లి మార్కెట్ ఛైర్మన్ ఈర్ల స్వరూప, సింగిల్ విండో ఛైర్మన్ మాదిరెడ్డి నర్సింహ రెడ్డి,విండో సిఈఓలు మదన్ మోహన్, సురేష్, డైరెక్టర్లు,మరియు మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ప్రగతి ప్రణాళికల రూపకల్పన కోసం సమగ్ర సర్వే

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు**

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలి**

**నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలి**

**సహకార కేంద్ర బ్యాంక్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు**



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -07 అక్షరం న్యూస్**

ప్రజల అభివృద్ధి , సంక్షేమానికి ప్రభుత్వం ప్రగతి ప్రణాళికల రూపకల్పన కోసం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు.గురువారం మంథని పట్టణంలోని సత్యసాయి నగర్ లో 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మంథని బ్రాంచ్ నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా లిమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూలి,మంథనిలో నూతనంగా నిర్మిస్తున్న కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ భవనం పనులు త్వరితగతిన పూర్తిచేసుకుని ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులకు మంత్రి సూచించారు.ప్రజలకు ఇచ్చిన హామీల అమలు దిశగా ప్రభుత్వం క్రమ పద్ధతిలో చర్యలు తీసుకుంటుందని అన్నారు. గ్యారెంటీ లను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్య, ఆరోగ్యశ్రీ పరిధి పది లక్షలకు పెంపు వంటి పథకాలను అమలు చేశామని అన్నారు. రైతులకు 2 లక్షల వరకు ఉన్న రుణాలను పూర్తిగా మాఫీ చేస్తూ 18 వేల కోట్ల పైగా నిధులు నిధులు జమ చేశామని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ నుంచి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సన్న రకం వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించిందని అన్నారు. గతంలో మాదిరిగా మిల్లుల వద్ద రైతులకు ఎటువంటి కోతలు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయడం జరుగుతుందని, 48 గంటల వ్యవధిలో రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. రైతులు కూడా భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యాన్ని ఆరబెట్టుకుని నిర్ణీత తేమశాతం వచ్చిన తరువాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి కోరారు. భవిష్యత్తులో ప్రజల కోసం ప్రణాళికల తయారు చేసేందుకు అంకెలు చాలా అవసరమని , ఇందు కోసం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అమలు చేయడం జరుగుతుందని అన్నారు. హౌస్ లిస్టింగ్ పూర్తి చేసిన తరువాత స్టిక్కర్ వేయని ఇండ్లను గుర్తించి వాటికి గల కారణాలను తెలుసుకుని చర్యలు తీసుకుంటామని అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో ప్రస్తుతం అందుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు గాని, భవిష్యత్తులో అమలు చేసే పథకాలకు ఎటువంటి సంబంధం లేదని, సర్వే వల్ల పథకాలు ప్రజలు కోల్పోతారని కొంతమంది అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని , ఇటువంటి అపోహలను ప్రజలు నమ్మవద్దని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ కొండూరి రవీందర్ రావు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి సత్యనారాయణ రావు , మందని బాంచ్ మేనేజర్ ఉదయ శ్రీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ భారతిలో భారత స్కౌట్ గైడ్ 75 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జ్యోతి నగర్ నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




స్థానిక ఎన్టిపిసి విశ్వ భారతి హై స్కూల్లో ఈరోజు భారత స్కౌట్స్, గైడ్స్ 75వ ఫార్మేషన్ డే ను పురస్కరించుకొని, భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ వజ్రోత్సవాలు గురువారం విశ్వభారతిలో ఘనంగా నిర్వహించారు. 1950 నవంబర్ 7న మొట్టమొదటిసారిగా మన ఇండియాలో స్కౌట్ అండ్ గైడ్స్ ప్రోగ్రాం స్టార్ట్ చేయడం జరిగింది 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి మాధవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ముఖ్యఅతిథి గారికి పాఠశాలలోని దాదాపుగా 500 మంది స్కౌట్ పండు గైడ్స్ విద్యార్థులు ఘనంగా మార్చి ఫాస్ట్ తో స్వాగతం పలికారు మొదటగా స్కౌట్ పతాకావిష్కరణ చేసి ప్రార్థన గీతం ఆలపించారు... ఈ కార్యక్రమంలో పాఠశాలలోని స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు టెంట్లు నిర్మాణం చేయడం గ్యాడ్జెట్స్ నిర్మించడం జరిగింది అలాగే ఫస్ట్ ఎయిడ్ గురించి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమం ను ఉద్దేశించి పెద్దపెల్లి జిల్లా డీఈఓ గారు మాధవి మాట్లాడుతూ ప్రతి పిల్లవానిలో క్రమశిక్షణ మరియు సోషల్ అవేర్నెస్ కలుగుతుందని దేశానికి సేవ చేసే విధంగా తయారవుతారని చెబుతూ పాఠశాలలోని విద్యార్థులు అందరిని అభినందిస్తూ పాఠశాల చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్ ని అభినందిస్తూ ప్రశంసించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి గారితో రామగుండం, పాలకుర్తి మరియు అంతర్గం మండల విద్యాధికారులు మరియు ప్రభుత్వం పాఠశాల సంఘం పెద్దపెల్లి మరి రామగుండం అధ్యక్షులు జనరల్ సెక్రటరీలు కూడా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రటరీ శ్రీమతి సూర్యదేవర జ్యోతి పాల్గొని పిల్లలకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం మన పెద్దపెల్లి జిల్లాలో ఇంత ఎక్కువమంది విద్యార్థులతో ఈ ప్రోగ్రామ్ చేయడం ఇదే మొదటిసారి అని డి ఓ గారు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 500 మంది విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాఠశాల హెడ్ మాస్టర్ బంధారపు తిరుపతి గౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు ఈ కార్యక్రమం పాఠశాల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ అధ్యక్షతన జరగగా వారు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి ముఖ్యఅతిథిగా రావడం మా పాఠశాల అదృష్టమని హర్షం వ్యక్తం చేశారు....ఈ కార్యక్రమాన్ని అనంతరం రామగుండం అంతర్గం పాలకుర్తి మండలాలలోని ప్రైవేటు విద్యాసంస్థల కరస్పాండెంట్లకు మరియు హెడ్మాస్టర్ ప్రిన్సిపాల్ లకు పరాక్ నాథ్ అనే ఎగ్జామ్స్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కూడా జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ గారు మరియు రామగుండం పాలకుర్తి అంతర్గాం మండల అధికారులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఈ మూడు మండలాలకు సంబంధించిన ప్రైవేటు విద్యాసంస్థల యజమాని యజమాన్యాలు పాల్గొన్నారు.




## ఎన్టిపిసి రామగుండంలో వైభవంగా 50వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జ్యోతి నగర్ నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి ఆవిర్భవించి 50 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా గురువారం రామగుండం ఎన్టిపిసిలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే మార్నింగ్ వాస్తవం ప్రారంభమైన వేడుకలు ఇడియమ్ బిల్డింగ్ వద్ద పతాకం ఎగురవేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పెద్ద ఎత్తున బెలూన్లను గాలిలోకి ఎగురవేశారు. ఎన్ టి పి సి అధికారులు సిఐఎస్ఎఫ్ సిబ్బంది ఉద్యోగుల కుటుంబాలు ఈ వేడుకల్లో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనరల్ మేనేజర్ అలోక్ త్రిపాఠి, సంజీబ్ సాహా హాజరయ్యారు. తెలంగాణ ప్లాంట్ జనరల్ మేనేజర్ల తో పాటు ఇతర జనరల్ మేనేజర్లు సిఐఎస్ఎఫ్ కమాండెంట్ సీనియర్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంలో శ్రీ అలోక్ త్రిపాఠి సభను ఉద్దేశించి ప్రసంగించారు. అతను 1975 నుండి సింగ్రౌలీలో ఎన్టీపీసీ ప్రయాణం గురించి మరియు భారతదేశ విద్యుత్ అవసరాన్ని ఎలా రూపొందించిందో గురించి ముఖ్యాంశాలను వివరించారు. రామగుండంలోని వివిధ యూనిట్ల పురోగతి మరియు పనితీరుతో పాటు సమీప ప్రాంతంలోని కమ్యూనిటీ అభివృద్ధిని కూడా ఆయన హైలైట్ చేశారు మరియు వివిధ ప్రాంతాల్లో రామగుండం సాధించిన విభిన్న మైలురాళ్లను వ్యక్తం చేశారు.జీఎం ఓ అండ్ ఎం సంజీబ్ కుమార్ సాహా తెలంగాణ ప్రస్తుత తెలంగాణ యూనిట్ పనితీరుతో పాటు రాబోయే భవిష్యత్తు ప్రాజెక్టులను ప్రస్తావించారు. గుర్తింపు యూనియన్ మజ్దూర్ యూనియన్ కార్యదర్శి ఆరెపల్లి రాజేశ్వర్ వేముల కృష్ణయ్య నియర్ నుండి నితీష్ మరియు ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నుండి నవనిత్ రాథోడ్ కూడా ఈ శుభ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సమావేశం ప్రారంభంలో ఏజీఎం హెచ్ఆర్ బిజోయ్ సిక్దర్ వారికి పూల గుత్తితో స్వాగతం పలికారు.అనంతరం ఈ సందర్భంగా బెలూన్‌లను విడుదల చేసి కేక్ కట్ చేశారు.ఎన్‌టిపిసి రామగుండం తెలంగాణ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా హృదయపూర్వకంగా పాల్గొన్నారు మరియు న్యూఢిల్లీ నుండి రైజింగ్ డే వేడుకల వెబ్‌కాస్ట్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దీప్తి మహిళా సమితి సభ్యులు పాల్గొన్నారుకార్యక్రమాన్ని డీజీఎం హెచ్ఆర్ ప్రవీణ్ కుమార్ చౌదరి సమన్వయం చేసారు మరియు కెవిఎంకె శ్రీనివాస్. నిర్వహించారు.

# విపత్కర పరిస్థితుల్లో ధైర్యంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష -రామగుండం వైద్య కళాశాలలో నిర్వహించిన వైట్ కోట్ సేర్మనీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -07 అక్షరం న్యూస్**




వైద్యవృత్తిని ఎంచుకున్న విద్యార్థులు ఎటువంటి విపత్కర పరిస్థితిలోనైనా ధైర్యంగా ఉండాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.గురువారం రామగుండంలోని సింగరేణి వైద్య కళాశాలలో నిర్వహించిన వైట్ కోట్ సేర్మనీలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి వైద్యులుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా నిర్దేశించుకున్న లక్ష్యాలను వైట్ కోట్ సేర్మనీ గుర్తు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. గత 2.5 సంవత్సరాలుగా మీరు చేసిన కృషి ఫలితంగా ఈ రోజు వైట్ కోట్ సర్మనీ లో పాల్గొంటున్నారని, ఇక్కడ విద్యార్థులు వివిధ ప్రాంతాలు, సామాజిక ఆర్థిక పరిస్థితుల నుంచి వచ్చిన వారు ఉన్నారని, ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన కృషి ఉందని అన్నారు.సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ గత 3 సంవత్సరాలుగా ఉన్నతమైన సేవలు అందిస్తుందని, విద్యార్థులకు మెరుగైన సేవలు అందిస్తూ రాష్ట్రంలోనే అత్యుత్తమ వైద్య కళాశాల గా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తున్నారని అన్నారు. రాబోయే 4,5 సంవత్సరాలు మీ జీవితంలో చాలా కీలకం కాబోతుందని, అనేక సార్లు నిరుత్సాహపడే పరిస్థితులు రావచ్చని, ఒత్తిడి పెరగవచ్చని, ఎటువంటి పరిస్థితుల్లోనూ నమ్మకం ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని, గత రెండున్నర సంవత్సరాలుగా చూపించిన ధైర్యం భవిష్యత్తులోనూ కొనసాగించాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి వైద్య కళాశాల నుంచి మొదటి బ్యాచ్ గా వచ్చే 150 మంది వైద్యులు ప్రపంచంలోనే నలుమూలల్లో ఎక్కడ ఉన్న ప్రజలకు ఉత్తమమైన సేవలు అందిస్తూ కళాశాలకు గర్వకారణంగా ఉంటారని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి మార్కెట్ యార్డ్ నందు క్రయ విక్రయాలను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తనిఖీ ...



ఖమ్మం /తల్లాడ నవంబర్ 7: (అక్షరంన్యూస్)

గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని పత్తి మార్కెట్ యార్డ్ నందు క్రయ విక్రయాలను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తనిఖీ చేశారు. పత్తి అమ్మకం నిమిత్తం రైతులు మార్కెట్ యార్డ్ కు తీసుకుని వచ్చిన పత్తి బస్తాల తేమ శాతం నిర్ధారించే మాయిశ్చర్ మీటర్లు ద్వారా తేమను పరిశీలించి, ధరల వ్యత్యాసాలను పరిశీలించి రైతులకు అధిక ధర పొందుటకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అదనపు కలెక్టర్ అవగాహన కల్పించారు. మార్కెట్ యార్డ్ లో ఉన్న సౌకర్యాలను తెలుసుకుని మార్కెట్ యార్డ్ కార్యకలాపాలు సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాల జాగ్రత్తలు చేపట్టాలని మార్కెట్ కార్యదర్శి, సిబ్బందిని ఆదేశించారు.

## ప్రజల అవసరాలు, పెరుగుతున్న ట్రాఫిక్ కు అనుగుణంగా రోడ్ల అభివృద్ధి.......



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

బోనకల్ మండల కేంద్రంలో పర్యటించి రోడ్డు విస్తరణ, పటిష్ట పనులకు శంకుస్థాపనలు చేసిన ఉప ముఖ్యమంత్రి..

ఖమ్మం /తల్లాడ నవంబర్ 7 (అక్షరంన్యూస్)

ప్రజల అవసరాల మేరకు, పెరుగుతున్న ట్రాఫిక్ కు అనుగుణంగా రోడ్లను అభివృద్ధి చేసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బోనకల్ మండల కేంద్రంలో పర్యటించి బోనకల్ నుండి ఆళ్లపాడు రోడ్డు వరకు ఎస్టీ.ఎస్.డి.ఎఫ్. నిధులు 15 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన రోడ్డు విస్తరణ, పటిష్టపరుచు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఎక్కువ కాలం, భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా నాణ్యతగా రోడ్డు పనులు చేపట్టాలని, ప్రజల అవసరాలకు తగ్గట్లుగా, పెరుగుతున్న ట్రాఫిక్ కు అనుగుణంగా జిల్లాలో రోడ్ల నిర్మాణం, వెడల్పు, పటిష్టపరిచే కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.సి.సి. విధుల కోసం శాశ్వత కార్యాలయ భవనం ఏర్పాటుకు నగరంలో పలు స్దలాలను పరిశీలించిన..జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం /తల్లాడ నవంబర్ 7( అక్షరంన్యూస్)

ఎన్.సి.సి. విధుల కోసం శాశ్వత కార్యాలయ భవనం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ నగరంలో పలు స్దలాలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఖమ్మం త్రీ టౌన్ లోని పాత డిఈఓ ఆఫీస్ ప్రాంగణం, జిల్లా సబ్ జైళ్ల అధికారి కార్యాలయం ప్రాంగణం స్థలాలను సందర్శించారు. ఆయా ప్రదేశాలను కలియతిరిగి కార్యాలయం విధుల నిర్వహణకు అనుకూలతను కలెక్టర్ పరిశీలించారు. మరింత విశాలమైన స్థలాలను గుర్తించాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం స్థానిక కాల్వ ఒడ్డు వద్ద మున్నేరు తీగల వంతెన బ్రిడ్జ్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. వైకుంఠదామం, కాల్వొడ్డు పరిసరాల ప్రాంతాల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్లాన్ మ్యాప్ పై అధికారులకు పలు సూచనలు చేశారు. స్ధానికల ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కర్నల్ ఎస్.కె. భద్ర, కర్నల్ నవీన్ యాదవ్, జిల్లా జైళ్ల అధికారి జి. వెంకటేశ్వర్లు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులు డిజిటల్ లైబ్రరీని వినియోగించుకోవాలి



డిజిటల్ లైబ్రరీని ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి : పాటిల్ వసంత్

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.07/ అక్షరం లీగల్ న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయవాదుల సంఘం లైబ్రరీ హాల్లో గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ డిజిటల్ లైబ్రరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తొలి డిజిటల్ లైబ్రరీ ని కొత్తగూడెం బార్ అసోసియేషన్లో ప్రారంభించడం చాలా శుభపరిణామని న్యాయవాదులు డిజిటల్ లైబ్రరీని సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా తమ వృత్తి నైపుణ్యతను మెరుగుపరుచు కోవచ్చన్నారు. జూనియర్ న్యాయవాదులు సమయం వృధా చేయకుండా రెగ్యులర్గా డిజిటల్ లైబ్రరీలో వచ్చే తీర్పులను చదువుకొని తద్వారా వృత్తిలో మెలకువలను నేర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు గొల్లపూడి భానుమతి, ఏ.సుచరిత ,కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, ఎం.డి.సాదిక్ పాషా, స%శీ%దుపట్ల ప్రవీణ్ కుమార్, దూదిపాల రవికుమార్, పీపీలు, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



నవంబర్ 8 నుంచి ఇంటింటి సర్వే జిల్లాలో ప్రారంభించాలి..

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్..ఖమ్మం /తల్లాడ నవంబర్ 7 (అక్షరంన్యూస్)

జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షించారు. సర్వే నిర్వహణకు నిర్దేశించిన ఫార్మాట్ లో ఫారం లు సిద్ధమయ్యాయా, సర్వే సిబ్బందికి అవసరమైన పరికరాలు, స్టేషనరీ ఐటెమ్స్ పంపిణీ మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి, నవంబర్ 8 నుంచి ఖమ్మం జిల్లాలో ఇంటింటికి తిరుగుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ ప్రారంభించాలని అన్నారు. ఖమ్మం నియోజకవర్గం వర్గానికి జెడ్పీ డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, ఖమ్మం కార్పొరేషన్ కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, వైరా నియోజకవర్గానికి ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, మధిర నియోజకవర్గానికి రెవెన్యూ డివిజన్ అధికారి ఖమ్మం నర్సింహారావు, సత్తుపల్లి నియోజకవర్గానికి ఆర్డిఓ కల్లూరు రాజేందర్ లు ఇంచార్జి లుగా ఉంటారని అన్నారు. సర్వే ప్రాముఖ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియజేయాలని అన్నారు. అసెంబ్లీ ఇంచార్జి అధికారులు ఏదైనా శాఖ నుంచి సరైన స్పందన లేకపోతే సమాచారం అందిస్తారని, వెంటనే పనితీరు మెరుగు పర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్యుమరేటర్లు పూర్తి స్థాయిలో బాధ్యతలను స్వీకరించి సర్వే పనులు ప్రారంభించేలా సన్నద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నియమించిన ఎన్యుమరేటర్లు వెంటనే రిపోర్టు చేసేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వేకు రిపోర్ట్ చేయని ఎన్యుమరేటర్లకు గల కారణాలను సంబంధిత శాఖ అధిపతుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్వే విధులు చాలా తప్పనిసరి అని, ఇది వాలంటరీ పని కాదని తప్పనిసరిగా చేయాల్సిన బాధ్యతని, దీనిపై నిర్లక్ష్యంగా వహించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా లిస్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ,లి సర్వే నిర్వహణకు ప్రాథమికంగా అవసరమైన సామాగ్రి, ప్రశ్నావళి ఫార్మాట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సర్వే నిర్వహణకు నియమించిన ఎన్యుమరేటర్లు విధులకు హాజరయ్యే విధంగా సంబంధిత శాఖాధిపతులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, జిల్లా విద్యా శాఖాధికారి సోమశేఖరశర్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 'త్రి"మెన్ కమిటీ ని నియమించి ఉద్యోగులకు న్యాయం చేయండి

రద్దు చేసిన పాలక వర్గాన్ని మూడు నెలల కాలం పనిచేయుటకు అవకాశం కల్పించాలని టిఆర్.వీకే.ఎస్ వినతి

భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ నవంబర్.07/ అక్షరం న్యూస్బీ రద్దు చేసిన పాలక వర్గాన్ని మూడు నెలల కాలం పనిచేయుటకు అవకాశం కల్పించాలని జిల్లా కో.ఆపరేటివ్ అధికారికి టిఆర్.వీకే.ఎస్ రాష్ట్రా కార్యదర్శి జెన్కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కెటిపియస్ మరియు బిటిపిఎస్, వైటీపీఎస్ ఉద్యోగుల సహకార పరపతి సంఘం, రి.నెం: 189/టి.ఈ.ఈ యొక్క కాల పరిమితి పూర్తయిందని , ఇట్టి పాలక వర్గాన్ని రద్దు చేశారని, ఇట్టి పాలకవర్గ రద్దు నిర్ణయాన్ని టిఆర్.వీకే.ఎస్ సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని, ఇట్టి సొసైటీ నందు 3200 మంది పైగా సభ్యులు కలిగియున్నారని, ఈ యొక్క సొసైటీ గడచిన 5 సంవత్సరాల కాలములో 1,00,00,000/(అక్షరాలా ఒక కోటి రూపాయలు)కు పైగా లాభాలు ఆర్జించియున్నదని, సహకార పరపతి సంఘాల చట్ట ప్రకారం అట్టి లాభాలను నగదు రూపంలో కానీ బహుమతుల రూపంలో కానీ సంఘంలోని సభ్యులకు అందించవలసి ఉన్నదని కావున ఉద్యోగుల సహకార పరపతి సంఘం లో త్రీమెన్ కమిటీ నియమించి సంఘంలోని సభ్యులకు అందాల్సిన బహుమతులు ఇప్పించుట కొరకు మూడు నెలల గడువు పెంపు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

## చాట్ పూజలో పాల్గొనడం సంతోషంగా ఉంది..ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 07/ అక్షరం న్యూస్ : ఆ భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్ అన్నారు. ఉత్తర రాష్ట్ర ప్రాంతాలైన ఉత్తరప్రదేశ్, బీహార్, జార?ండ్ రాష్ట్ర ప్రజలు కార్తీక మాసంలో నిర్వహించే పూజా వేడుకల్లో బండ్లగూడ మున్సిపాలిటీలోని గంధంగూడ వద్ద, రాజేంద్రనగర్ పత్తి కుంట వద్ద జరిగిన చాట్ పూజలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చాట్ పూజ విశిష్టతను వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉత్తర రాష్ట్ర ప్రజలు చేసుకునే అతి పవిత్రమైన చాట్ పూజలో పాల్గొనడం తనకు సంతోషాన్నిచ్చిందన్నారు. ప్రపంచానికి వెలుగు ప్రసాదించే ఆ సూర్య భగవానున్ని ప్రార్థించడమే చాట్ పూజ ప్రత్యేకతని తెలిపారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు సాగర్ గౌడ్, తలారి చంద్రశేఖర్, శ్రీనాథ్ రెడ్డి, కృష్ణ రెడ్డి, ప్రేమ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ మున్సిపాలిటీలో సమగ్రంగా ఇంటింటి సర్వే చేపడుతాం



– మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 07/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపల్ పరిధిలో సమగ్ర ఇంటింటి సర్వేను ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. గురువారం వివిధ వార్డులలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర కుటుంబ సర్వే) కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్వేను విజయవంతం చేయాలన్నారు. ఈ మేరకు అందరినీ సమన్వయం చేసుకొని పని చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ సంజయ్, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు మంత్రి పొంగులేటి ఆశీర్వాదం..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 7 (అక్షరంన్యూస్)

ఖమ్మం :నగరంలోని రోటరీనగర్ కి చెందిన మాదాల వెంకట రామకృష్ణ కుమార్తె వివాహం స్థానిక ఎస్ ఆర్ గార్డెన్స్ లో గురువారం రాత్రి జరిగింది. ఈ వివాహ వేడుకకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.

## చాట్ పూజ కార్యక్రమం లో పాల్గొన్న - కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 07/ అక్షరం న్యూస్ : ఆ భగవంతుని కరుణ, కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రతి ఏడాది చాట్ పూజను నిర్వహించడం, ఈ కార్యక్రమంలో పాల్గొనడం తాను భాగస్వామి కావడం సంతోషంగా ఉందని ఆయన వివరించారు. డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ కొత్తచెరువు వద్ద ఉత్తర భారత సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాట్ పూజ కార్యక్రమానికి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు చాట్ పూజ శుభాకంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏడాది ఈ వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## ఏడవ వార్డ్ లో ఇంటింటి సమగ్ర సర్వేను సమగ్రంగా నిర్వహించేలా చూస్తాం



– పద్మావతి పాపయ్యయాదవ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 07/ అక్షరం న్యూస్ : సమగ్ర ఇంటింటి సర్వేను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని ఏడవ డివిజన్‌లో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా నిర్వహించేలా చూస్తామని కార్పోరేషన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్యయాదవ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టనున్న సమగ్ర ఇంటింటి సర్వేను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏడవ వార్డులో కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ పరిశీలించారు. గురువారం పద్మశ్రీ హిల్స్ కాలనీ, కేకే ఫేస్ 3, రాధానగర్ కాలనీలలో డోర్ టు డోర్ స్టిక్కరింగ్ లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఇంటింటి సమగ్ర సర్వేలో భాగంగా అధికారులు ఇంటింటికి వస్తారని తెలిపారు. ఈ మేరకు డోర్ టు డోర్ స్టిక్కరింగ్, సమగ్ర ఇంటింటి సర్వేను నిర్వహిస్తారని, ప్రజలు ఎన్యుమరేటర్లకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపయ్య యాదవ్ బిల్ కలెక్టర్ ఇమ్రాన్, కాలనీవాసులు కిషోర్ రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో సన్ సిటీ ప్రధాన రహదారిపై అక్రమ షెడ్లపై చర్యలు తీసుకోవాలి



– కార్పొరేటర్ సాగర్‌గౌడ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 07/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సన్ సిటీ ప్రధాన రహదారిపై అనుమతులకు విరుద్ధంగా అక్రమ షెడ్లు ఏర్పాటు చేయడం తగదని కార్పొరేటర్ సాగర్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా ప్రధాన రహదారులపై షెడ్లు ఏర్పాటు చేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఏర్పడటమే కాకుండా పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. దీంతో పాటు పాదచారులు సైతం ప్రయాణాలు సాగించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ షెడ్లు ఏర్పాటును నియంత్రించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## సమగ్ర ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలి



– రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 07/ అక్షరం న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇంటింటి సమగ్ర సర్వేను విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సూచించారు. ఈ మేరకు ప్రజల సహకారాన్ని ఆశిస్తున్నామని వివరించారు. నార్సింగి మున్సిపాలిటిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లో భాగంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, కోకాపేట్ లో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సమగ్ర ఇంటింటి సర్వేను నిర్వహించేందుకు అధికారులు చొరవతో పని చేస్తున్నారన్నారు. అందరూ సమన్వయం చేసుకొని పని చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు, శిక్షణలో తెలుసుకున్న అంశాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు సర్వేను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, కమిషనర్ టి.కృష్ణమోహన్ రెడ్డి, మేనేజర్ యోగేష్, ఏఈ శ్రీనివాస్, అకౌంటెంట్ కృష్ణయ్య, ఆర్ఐ అఖిల్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై గళం ఏత్తిన జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ లకావత్ వెంకటేశ్వర్లు



పరిష్కారానికి సానుకూల దిశగా జిల్లా కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 7/ అక్షరం న్యూస్ : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించినారు జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ లాకావత్ వెంకటేశ్వర్లు అనేక సమస్యలపై జిల్లా కలెక్టర్ భద్రాచలంలో ఉన్న మొబైల్ కోర్టుకు జడ్జిని నియమించాలని డిమాండ్ చేసినారు ఐ టి సి పి ఎస్ పి డి లో జీవనోపాధి కల్పిస్తూ పరిశ్రమలు నిర్వహించడానికి అవకాశం కల్పించాలని సివిల్ మరియు నాన్ సివిల్ టెండర్ పనులలో గిరిజనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పేసి కోరినారు అధికంగా గిరిజనులు హరిజనులు అన్నారు కాబట్టి జిల్లాకు ఒక ఎస్సీ ఎస్టీ కోర్టు ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని సూచించినారు కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వ తరపున ప్రోత్సాహాన్ని తక్షణమే మంజూరు చేయాలని కోరినారు ఎస్సీ ఎస్టీ కేసులలో బాధితులకు ప్రభుత్వం ద్వారా ఇచ్చే ప్రోత్సాహాన్ని ఉపశమనం మరియు పునరావాసం త్వరగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని పెండింగ్ లో ఉన్న త్వరగా మంజూరయ్యే విధంగా ఆదేశాలు ఇవ్వాలని ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలని సిఫార్సు చేసినారు

## ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి ..



సిసిఐ తేమ శాతం నిబంధనలు ఎత్తివేయాలి ..

తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా ...

పత్తి రైతులకు కనీస మద్దతు ధర రైతులకు లభించే విధం గా వ్యవసాయ మంత్రి తుమ్మల కృషి చేయాలి...

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్..

ఖమ్మం/తల్లాడ నవంబర్ 7 (అక్షరంన్యూస్)

ఖమ్మం :- ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో సిసిఐ పత్తి కొనుగోలు ఏర్పాటు చేయాలని, ఈ నామ్ పేరుతో జెండా పాట లేకుండా పత్తి కొనుగోలు తో రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని , సిసిఐ తేమ శాతం నిబంధనలు సడలించి రైతులు

దగ్గర పత్తి కొనుగోలు వేగవంతం చేయాలి అని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం పత్తి మార్కెట్ లో కొనుగోలు జరుగుతున్న తీరు ను రైతుల నుంచి తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన అరకోర మద్దతు ధర క్వింటాలకు రూ 7521 కూడా లభించే పరిస్థితి లేదని అన్నారు,6700 నుంచి 5000 లోపు పత్తి కొనుగోలు ఖమ్మం మార్కెట్లో జరుగుతుంది అని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు .కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)తేమ శాతం నిబంధనలు పత్తి రైతులకు తీవ్ర నష్టం చేస్తున్నాయి అని తేమ శాతం నిబంధనలు సడలించి రైతులు దగ్గర పత్తి కొనుగోలు వేగవంతం చేయాలి అని డిమాండ్ చేశారు, కొనుగోలు సమయం లో నిర్ణయం చేసిన ధర కూడా పత్తి కాటాలు సమయం కు కోత పెట్టి రైతులు నష్టం చేయడం పై వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,ఈ వ్యవసాయ సీజన్లో అధిక వర్షాలు తెగుళ్లుమూలంగా పత్తి దిగుబడి సగానికంటే తగ్గిపోయింది అని అరకొరగా పండిన పత్తి అమ్మకం లో రైతులు నష్టపోతున్నారు అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి రైతులకు మద్దతు ధర అందించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు, ఎర్రా శ్రీనివాసరావు, తాళ్ళపల్లి కృష్ణ, శీలం నరసింహారావు,ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా నాయకులు వాసిరెడ్డి ప్రసాద్ ఎస్ కె మీరా, సుదర్శన్ రెడ్డి,చెరకు మల్లి కుటుంబరావు,కోల్లేటి ఉపేందర్,బోడేపూడి వీరభద్రం, పాపినేని రాం నర్సయ్య, బండారు యాకయ్య, హిమం, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 7 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని రామంజవరం, తల్లాడ, అంజనాపురం గ్రామాలలో

ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం పండించిన రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. సన్న రకం క్వింటాలకు ధ్యానానికి రూ.2320, కామన్ గ్రేడ్ (దొడ్డు రకం) క్వింటాలకు రూ.2300 చొప్పున మద్దతు ధర అందిస్తుందన్నారు. రైతుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, దళారులకు రైతులు ధాన్యం విక్రయించవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పూర్తిగా అండగా ఉంటుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి కోతలు ఉండకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వనిజ, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి, ఎస్సై కొండలరావు,మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుదుండేటి వీర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దగ్గుల రఘుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కటిక కిరణ్ కుమార్, తల్లాడ, గంగదేవి పాడు,సొసైటీ చైర్మన్లు తూము వీరభద్రరావు, రెడ్డం వీర మోహన్ రెడ్డి, వడ్డెల రామారావు, మాజీ సర్పంచ్ ఓబుల సీతారాం రెడ్డి, శీలం కోటారెడ్డి, శీలం శివపార్వతి,కొమ్మినేని ప్రభాకర్,రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి, సొసైటీ డైరెక్టర్లు దగ్గుల రాజశేఖర్ రెడ్డి, నరసింహారావు, డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, కృష్ణయ్య, వేంశెట్టి నాగన్న, అయినాల రామలింగేశ్వరరావు, గొడుగునూరి శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు, మండల అధికారులు, సీఈఓలు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## 77 సంవత్సరాల స్వాతంత్రంలో నేత కానీ లకు అభివృద్ధి లేదు..



కులాన్ని కనుమరుగు చేసి హక్కులను కాలరాయకండి

ఇప్పటికైనా నేతకానిల సమస్యలు పరిష్కరించండి

సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్

జ్యోతి నగర్, నవంబర్ 7: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నేతకాని కులస్తులను కన్ఫ్యూజ్ చేస్తూ వారి హక్కులను కాల రాయడం సరికాదని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. గురువారం సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి లో ఏర్పాటుచేసిన అత్యవసర సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కోరుకున్న సమానత్వం కోసం తమ సమతా సైనిక దళ్ పనిచేస్తుందని తెలిపారు. 77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో నేతకానిలు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన చెందారు. బ్రిటిష్ పాలకులు అవలంబించి విభజించు పాలించు నినాదాన్ని అవలంబిస్తూ నేతకానిలను వివిధ ప్రాంతాల్లో మహర్లుగా మాలలుగా ఇన్కర్లుగా మాలశాలిగా, నేతకానిలుగా విభజించి రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులు వారికి వర్తింప చేయలేదని తెలిపారు. ప్రధానంగా నేతకాని ప్రజలు ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో ఉండడంవల్ల ఏజెన్సీ చట్టాలు వర్తించక కనీసం జీవించే హక్కు కూడా లేకుండా పోయిందని తెలిపారు. అక్కడే పుట్టి అక్కడే పెరిగి అక్కడే చస్తూ గిరిజలతో మమేకమై జీవిస్తున్నప్పటికీ హక్కులు లేవని తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పడితే అయినా తమ బతుకులు బాగుపడతాయని ప్రత్యేక తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొని నేతకాని ముద్దుబిడ్డ రామటెంకి శ్రీకాంత్ సైతం ప్రాణ త్యాగం చేశారని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత నేతకానిల అభివృద్ధి జరగకపోగా నేతకాని కులం సర్టిఫికెట్ నేతాని గా అచ్చుతప్పు వచ్చి విద్యార్థులను అయోమయంలో పడేసిందని అన్నారు. అటు ఏజెన్సీ ప్రాంతాల్లో పుట్టిన భూమిపై హక్కులు లేక రాజకీయ రిజర్వేషన్ లేక జీవో 3 తో ఉద్యోగాలు రాక అన్ని రంగాల్లో అభివృద్ధి లేక స్వదేశంలో పరాయి దేశస్థులుగా నివసిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జనగణన సర్వేలో నేతకానిలంతా ఒకే కులం గా సీరియల్ నెంబర్ 40 లో నేతకానిగా నమోదు చేసుకోవాలని పిలుపునిస్తున్న తరుణంలో నేతకానిల అనుమతి లేకుండా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నేతకాని కులస్తులను మాలనేతకానిలుగా పరిగణించాలని ముఖ్యమంత్రికి నివేదించడం సరికాదన్నారు. వారిని నేతకాని కులస్తులుగా మాత్రమే పరిగణించాలని కోరుకుంటున్నారని వారి కోరిక మేరకు నేతకానిలుగా మాత్రమే పరిగణించాలని డిమాండ్ చేశారు. గత ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో బెల్లంపల్లికి వచ్చిన రేవంత్ రెడ్డి నేతకానిలకు సమూచిత స్థానం కల్పిస్తానని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని చెప్పి, ఒక ఎమ్మెల్యే టికెట్ గానీ ఎంపీ టికెట్ గాని, ఒక్క నామినేటెడ్ పోస్ట్ గాని, నేతకానిలకు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో 20 లక్షల జనాభా కలిగిన నేతకాని ఓట్లు 17 నియోజకవర్గాల్లో గెలుపు ఓటములను నిర్ణయిస్తాయని అలాంటి నేతకానిలను విస్మరించడం సరికాదని అన్నారు. వెంటనే నేతకానీల కోసం ప్రత్యేక కమిషన్ వేసి వారి యొక్క స్థితిగతులపై అధ్యయనం చేసి రాజ్యాంగం ద్వారా రావాల్సిన హక్కులు వారికి అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, సమతా సైనిక దళ్ నాయకులు దుర్గం లింగన్న, ముడిమడుగుల సురేష్, చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, చందనగిరి శివప్రసాద్,దుర్గం వెంకట నరసయ్య, జిమ్మిడి నాని, ఆర్యన్ తదితరులు పాల్గొన్నారు

## సురా పానకంకు విదేశీయులు ఖుషి



జనగామ జిల్లా/రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ )నవంబర్ 07 : ఆరోగ్యమే మహాభాగ్యం... చెట్టు నుండి వచ్చే... తాటి కల్లు తాగితే ఎంతో మేలు, తింటే గ్యారలే తినాలి అనే సామెత గుర్తొస్తుంది, సంఘటన చూస్తే వివరాలు వెళ్తే మండలంలోని వెల్ది గ్రామం తాటికల్లుకు పెట్టింది పేరు ఈ గ్రామంలో సుమారు 50 మంది గీతా కార్మికులు తాటికల్లు అమ్మి జీవన దారం పొందుతున్నారు, హైదరాబాద్ కేంద్రంగా చీర్స్ స్వచ్ఛంద సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఈ క్రమంలో మహబూబాద్ జిల్లాలో పలు సేవా కార్యక్రమాలు పాల్గొనేందుకు అమెరికా దేశస్థులతో కలిసి సంస్థ నిర్వాహకుడు బత్తిని అశోక్ గౌడ్ హైదరాబాదు నుండి మహబూబాబాద్ వెళ్లే క్రమంలో విదేశీలకు తాటికల్లు రుచి చూపించారు దీంతో ఉత్సాహంగా ఒక దమ్ము పట్టించారు, వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి

## చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 7/ అక్షరం న్యూస్ : పట్టణంలోని బ్రిడ్జి పాయింట్ లో గల చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ రవాణా జరగకుండా చెక్ పోస్టులో గట్టి నిఘా ఏర్పాటు చేయాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, చెక్ పోస్టు వద్ద విధులు నిర్వహించే సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని,ఎటు వంటి అక్రమ కార్యకలాపాలకు తావులేకుండా నిరంతరం వాహన తనిఖీలు చేయాలన్నారు. తనిఖీల సమయంలో ఏమి చేయాలో, చేయకూడదో సిబ్బందికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు స్పష్టంగా వివరించారు. రాత్రి సమయాల్లో విధులు నిర్వహించే సిబ్బంది రేడియం జాకెట్స్ ధరించాలని, భద్రతా పరమైన చర్యలు తప్పకుండా తీసుకోవలని ఎస్పీ సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీ లలో భద్రాచలం టౌన్ సీఐ సంజీవ రావు, టౌన్ ఎస్ ఐ విజయలక్ష్మి, ట్రాఫిక్ ఎస్ ఐ మధు ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై మరియు సిబ్బంది..




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 7/ అక్షరం న్యూస్ : పట్టణ పోలీస్ స్టేషన్ లో హోంగార్డుగా పనిచేస్తున్న మాడుగుల సత్యనారాయణ హెచ్ నెంబర్ 901 భార్యకు బ్రెయిన్ స్ట్రోక్ రావడం వలన వైద్యం కోసం హైదరాబాద్ తరలించడం జరిగింది. ఆమె అనారోగ్య దృష్ట్యా హైదరాబాదులో బ్రెయిన్ సర్జరీ చేయడం జరిగింది. ఇంకా ఆమె పూర్తిగా కోలుకోలేదు, ఆపరేషన్ తర్వాత ప్రతిరోజు ఫిజియోథెరపీ కోసం 30000 ఖర్చు అవుతుండగా అతని ఆర్థిక స్తోమతను దృష్టిలో ఉంచుకొని భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐ మరియు వారి సిబ్బంది కలిసి మానవతా దృక్పథంతో ఆమె వైద్యం కోసం 22,000 డబ్బులను హోంగార్డ్స్ ఇంచార్జ్ శేషు గారికి అందజేయడం జరిగింది. హోంగార్డు కుటుంబానికి సహాయం చేసిన ట్రాఫిక్ ఎస్ఐ మరియు వారి సిబ్బందికి హోంగార్డ్స్ తరపున శేషు ధన్యవాదాలు తెలియజేశారు..

## మారుమూల ప్రాంత గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం / నవంబర్ 7/ అక్షరం న్యూస్ : ఆదివాసి గిరిజన గ్రామాలలోని మారుమూల ప్రాంత గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృఢసంకల్పంతో ఉన్నందున గిరిజన గ్రామాలలోని సబ్ సెంటర్లలో పీహెచ్సీలలో మరియు కొత్తగా అవసరమైన చోట సబ్ సెంటర్లు ,పిఎస్సీల నిర్మాణానికి మరియు అవసరమైన గైనకాలజిస్టులు డాక్టర్లు వైద్య పరికరాలకు సంబంధించిన ప్రతిపాదనలు ఆదివాసి గిరిజనుల జనాభా ప్రతిపాదికను బట్టి రూపొందించడం దాని ప్రకారము సంబంధిత వైద్యాధికారులు ఏర్పాట్లు చేయాలని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. గురువారం నాడు రాత్రి ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్లో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ మరియు మెడికల్ ఆఫీసర్లు ఐటీడీఏ యూనిట్ అధికారుల సమక్షంలో కొత్త పిహెచ్సిలు, సబ్ సెంటర్లు, సిటీ స్కాన్ మెషిన్లు, ట్రమ కేర్ సెంటర్లు మొబైల్ మెడికల్ అంబులెన్స్, త్వరితగతిన నిర్మాణం చేపట్టి ఆదివాసి గిరిజనులకు ప్రైవేటుకు దీటుగా అధునాతన పరికరాలతో వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు. ఐటీడీఏ ల పరిధిలోని గిరిజనులు తమ నివాస ప్రాంతాల నుంచి అరగంటలోనే ఆసుపత్రికి చేరుకోవడానికి పీహెచ్సీలు, సబ్ సెంటర్లో డాక్టర్లు, సిబ్బంది అవసరమైన చోట బైక్ అంబులెన్సుల ద్వారా మారుమూల ప్రాంతాలలో వైద్య సేవలు అందించే విధంగ మారుమూల మండలాలైన అశ్వరావుపేట మండలంలోనీ నారావారి గూడెం, సోలానగర్లోని బోడు గ్రామంలో, మంగపేట లోని జగన్నాధపురం లో అలాగే పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ట్రమా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆయన అదేవిధంగా ఏజెన్సీ డ్రగ్స్ స్టోర్ ఐటీడీఏ ప్రాంగణంలో, టీ హబ్ సెంటర్ భద్రాచలంలోని ఏరియా హాస్పిటల్ లో వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన డిఎంహెచ్వోకు ఆదేశించారు. ఐటీడీఏ పరిధిలో వైద్యులు సిబ్బంది కొరత లేకుండా చూడాలని, పి వి టి జి గిరిజనులకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయాలని, గోదావరి వరద ముంపునకు గురి అయ్యే గిరిజన గ్రామాలు, రోడ్డు సౌకర్యం లేని గిరిజన గ్రామాలలోని గర్భిణీ స్త్రీలను ప్రసవ వేదనకు ముందే పిహెచ్సి లకు తరలించడానికి 108 వెళ్లలేని గ్రామాలకు బైక్ అంబులెన్స్ ద్వారా తరలించే విధంగా చూడాలని, మారుమూల ప్రాంతాలలో సబ్ సెంటర్ల కి, పిహెచ్సికి అరగంటలో చేరుకునే దారి సౌకర్యం ఉండే విధంగా చూడాలని అన్నారు. ఆర్ అండ్ బి పోలీస్ సహకారంతో నేషనల్ హైవేలలో కానీ మండలాల్లో కానీ గ్రామాలలో కానీ ప్రమాదాలు జరిగిన చోట అంబులెన్స్ సౌకర్యం ఉండే విధంగా చూడాలని అన్నారు. వరద ముంపు మరియు రోడ్డు కట్ అయ్యే గ్రామాల నుండి గర్భిణీ స్త్రీలను తరలించి వైద్య సేవలు అందించడానికి స్పెషలిస్ట్ డాక్టర్ల ఏర్పాటు అలాగే గైనకాలజిస్టులు అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేకమైన వార్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. మారుమూల ప్రాంత పీహెచ్సీలలో పనిచేసే సిబ్బంది ఆ ప్రాంత గిరిజనుల భాష వచ్చిన వారిని ప్రపోజ్ చేయాలని అన్నారు. సంబంధిత సబ్ సెంటర్లలో పిహెచ్ఈ లలో పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించి విధులు నిర్వహించాలని, మందుల కొరత లేకుండా చూసుకోవాలని, పిహెచ్సి పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది ఏఎన్ఎం ఆశా వర్కర్ సక్రమంగా పనులు చేస్తున్నది లేనిది మెడికల్ ఆఫీసర్ పర్యవేక్షిస్తూ ఉండాలని, రాత్రిపూట ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల డాక్టర్లు సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, చుట్టుపక్కల ఉన్న మండలాలలోని పీహెచ్సీల నుండి వస్తున్న రోగులకు వివిధ రకాల టెస్టుల కొరకు ఏరియా ఆసుపత్రి సిబ్బంది సహకరించట్లేదని బయట టెస్టింగులు చేసుకుని రమ్మంటున్నారని తన దృష్టికి వచ్చిందని అలాగే మందులు కూడా బయట కొనుక్కోమని సిబ్బంది సూచిస్తున్నట్లు తనకు ఫిర్యాదులు వచ్చాయని మునుముందు అలా జరగకుండా వచ్చిన ప్రతి ఒక్కరికి సరి అయిన వైద్యం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో భాస్కర్, ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ రామకృష్ణ, డాక్టర్ చైతన్య, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, పి సి హెచ్ ఎస్ రవిబాబు డి ఈ హరీష్, మరియు వివిధ సబ్ సెంటర్లు పీహెచ్సి ల నుండి వచ్చిన డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్'ను అందజేసిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 7/ అక్షరం న్యూస్ : పట్టణం సుభాష్ నగర్ కాలనీకి చెందిన వాస్తవ్యులు షేక్ రజియా బేగం కి అనారోగ్య నిమిత్తం మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సంబధిత లబ్ధిదారులకు స్థానిక నాయకుల సమన్వయంతో క్యాంపు కార్యాలయం వేదికగా అందజేసిన నియోజకవర్గ శాసనసభ్యులు...ప్రజానాయకులు తెల్లం వెంకటరావు ఈ కార్యక్రమంలోభద్రాచలం మండల నాయకులు భీమవరపు వెంకటరెడ్డి-అరికెల తిరుపతిరావు-బంబోతుల రాజీవ్ స్వామి వెంకట్ సి.యచ్ రామకృష్ణ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

## పి ఎం హెచ్ వర్కర్ల ఆకలి కేకలపై ఎమ్మెల్యేలు స్పందించాలి



సిఐటియు డిమాండ్

ఐటిడిఏ ఎదుట ఆకలికేక దీక్షలు ప్రారంభం

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 7/ అక్షరం న్యూస్ : పీఎంహెచ్ హాస్టల్ వర్కర్ల ఆకలి కేకలపై ఎమ్మెల్యేలు స్పందించి బకాయి జీతాలు ఇప్పించే విధంగా ముఖ్యమంత్రి పై ఒత్తిడి చేయాలని సిఐటియు అనుబంధ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్ డైలీ వేజ్ మరియు ఔట్ సో ర్సింగ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు రావలసిన బకాయి జీతాలు చెల్లించే విషయంలో గిరిజన ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోవాలని గిరిజన కార్మికుల ఆకలి బాధలు తీర్చాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మాచారి జిల్లా కోశాధికారి జి పద్మ డిమాండ్ చేశారు. 17 నెలల బకాయి(వాస్తవానికి 22నెలలురావాలి వరుసగా సిఐటియుచేస్తున్నదర్నాలకు స్పందించి ఐటిడిఏ పిఒ తన బడ్జెట్ ద్వారా రెండువిడలతులుగా6నెలలవేతనాలుచెల్లించారు.) వేతనాలు చెల్లించాలని కోరుతూ ఐటీడీఏ కార్యాలయం ముందు పీఎంహెచ్ హాస్టల్ వర్కర్ల ఆకలి కేక రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఇప్పటికీ అనేకసార్లు అధికారులకు ,మంత్రులకు విన్నవించుకున్న వేతనాలు రావడం లేదని గత్యంతరం లేని పరిస్థితుల్లో రిలే నిరాహార దీక్షలో ప్రారంభించామని 15వ తేదీ లోపల వేతనాలు రాకపోతే నిరవధిక సమ్మె చేస్తామని తెలిపారు. జిల్లాలో నలుగురు గిరిజన ఎమ్మెల్యేలు ఉన్నారని గిరిజన కార్మికుల ఆకలి బాధలపై వారి స్పందించి ముఖ్యమంత్రి తో మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు. జూన్ రెండవ తేదీ నుంచి కార్మికులకు సంబంధించిన వేతనాల చెక్కు ఆర్థిక శాఖలో పెండింగ్ లో ఉంచారని ఈ చెక్కును పాస్ చేయించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందని సిఐటియు పేర్కొన్నది. రెండు విడతలగా ఐటీడీఏ పీవో జోక్యంతోటి తనబడ్జెట్ ఆరు నెలల వేతనాలు వచ్చాయని కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వేతనాలు చెల్లింపులు తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందని సిఐటియు విమర్శించింది. నెలనెలా జీతాలు తీసుకుంటున్న ఎమ్మెల్యేలు అవుట్ సోర్సింగ్ కార్మికుల వేతనాల గురించి పట్టించుకోవాలని వారికి నెలనెలా జీతాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 12,500 వస్తున్న జీతాన్ని గిరిజన సంక్షేమ శాఖ అధికారులు అన్యాయంగా 9200 తగ్గించారని ఇదేమిటి అని అడిగితే 15,600 జీతం ఇచ్చే జీవోను తీసుకొస్తామని నమ్మించి మోసం చేశారని ఇంత దుర్మార్గంగా గిరిజన కార్మికుల పట్ల గిరిజన సంక్షేమ శాఖ వ్యవహరించడం ఎంతవరకు న్యాయమని సిఐటియు ప్రశ్నించింది. ప్రతి నెల మొదటి వారంలో జీతాలు ఇవ్వాలని జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని నిరాహార దీక్షలో చేపట్టినసిఐటియుడిమాండ్ చేసింది. వేతనాలు చెల్లించకుండా ఇన్ని నెలల పాటు పనిచేయించుకోవటం చట్ట వ్యతిరేకమని సిఐటియు పేర్కొన్నది. గిరిజన కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్న గిరిజన సంక్షేమ శాఖ తీరు సభ్య సమాజం సిగ్గుపడే విధంగా ఉందని సిఐటియు విమర్శించింది. ప్రజాపాలనఅంటూ గొప్పలు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వంలో 22 నెలలుగా జీతాలు లేకుండా గిరిజన కార్మికుల పస్తులు ఉంటుంటే ఎలా ప్రజాపాలన అవుతుందని సమాధానం చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటియు డిమాండ్ చేసింది. ప్రజా పాలనలోనూ, మంత్రులకు గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు ఇచ్చిన వినతి పత్రాలకు సమాధానం ఇచ్చే పరిస్థితి కూడా ప్రభుత్వం దగ్గర లేదని సిఐటియు పేర్కొన్నది. జీతాలు ఇవ్వకుండా గిరిజన కార్మికుల్ని బానిసల్లాగా ఐటీడీఏ ,రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందని దీన్ని ఎంత మాత్రం సహించేది లేదని సిఐటియు తెలిపింది. తక్షణమే ప్రభుత్వం బకాయి జీతాలు మొత్తం చెల్లించాలనికోరారు.లేదంటే భవిష్యత్తులో జరిగే సమ్మెకు ఐటిడిఏ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని సిఐటియు పేర్కొన్నది.

కార్యక్రమంలో యూనియన్ జిల్లాకార్యదర్శి హీరాలాల్, సిఐటియునాయకులు యన్.నాగరాజు, నాయకులు జలందర్, రామ,శ్యామల, జయ,సుభద్ర,రాజ్యలక్ష్మి, స్వరూప,ఉదయలక్ష్మి,మున్నా ,కృష్ణ,రాజేష్,జ్యోతి తదితరులుపాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి



9, 10 తేదీల్లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ 2025 క్యాంపెయిన్

జనగామ జిల్లా/రఘునాథపల్లి /(అక్షరం న్యూస్ )నవంబర్ 07:

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం - 2025 క్యాంపెయిన్ ను అర్హులైన జిల్లా ప్రజలందరూ వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఇప్పటికే 18 సంవత్సరాలు నిండిన వారు (లేదా) 01 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే వారు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులన్నారు.

అందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి, ఫారం 6 కొత్త ఓటరుగా నమోదు చేసుకోవడానికి,

ఫారం 7 జాబితాలో అభ్యంతరాలు తెలపడానికి, ఫారం 8ఓటరు వివరాల్లో సవరణలు చేయడానికి (ఇంటి చిరునామా మార్పు, సవరణలు, కొత్త దివ్యాంగులుగా గుర్తింపు మొదలైనవి).

ప్రత్యేక క్యాంపెయిన్ తేదీలుఈ నెల 9, 10 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బూత్ స్థాయి అధికారులు ఆయా పోలింగ్ బూత్ ల వద్ద అందుబాటులో ఉంటారని, ఓటరు వివరాలను సరిచేసుకోవడం (లేదా) కొత్త ఓటరుగా నమోదుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఓటరుగా నమోదు చేసుకునే మరిన్ని మార్గాలు %జశీవతీం.వఎఱ.స్త్రశీఙ.ఱఅ% వెబ్సైట్ ద్వారా (లేదా) ఓటర్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ ద్వారా కూడా ఓటరుగా సులభంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

## పల్లెకంటి వెంకన్న కి దశధిన కర్మకు హాజరై నివాళులర్పించిన...జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను



ఖమ్మం/వైరా నవంబర్ 7( అక్షరంన్యూస్)

పెద్ద మునగాల గ్రామాల చెందిన పల్లెకంటి వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఆయన దశధిన కర్మకు జిల్లా కాంగ్రెస్ నాయకులు

మాజీ సర్పంచ్ పరీకపల్లి శ్రీను హాజరై వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దేగల వేంకటేశ్వర్లు, వార్డ్ మెంబర్ పల్లేకంటీ నరేష్, కొమ్మిగిరి రాజ, సైదులు, ఇలపోగు వేంకటేశ్వర్లు, నాగయ్య, తిరుపతిరావు, నవీన్ తదితరులు ఉన్నారు.

## కుల గణన పై బిజెపి అక్కసు..



బిజెపి పై మంత్రి పొన్నం ఫైర్

కుల గణన సర్వేను పరిశీలించిన మంత్రి పొన్నం

గట్ల నర్సింగాపూర్ గ్రామంలో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్

హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 07(అక్షరం న్యూస్):

తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేపై బిజెపి అక్కసు వెళ్ళగక్కుతుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం పర్యటించారు. మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో చేపట్టిన కుల గణన సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ బుద్ధి, జ్ఞానం లేనివాళ్లు రాహుల్ గాంధీ కులం అడుగుతున్నారని మండిపడ్డారు. దేశమంతా కుల గణన సర్వే చేస్తే రాహుల్ గాంధీ కులం ఏంటో తెలుస్తుందన్నారు. ఎవరైనా ప్రధాని నరేంద్ర మోడీ కులం ఏంటని అడుగుతున్నారా..? అని మండిపడ్డారు. రాహుల్ గాంధీ కులం అడగడంలో బిజెపి ఉద్దేశం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కుల గణన ను చేపడుతున్నామని స్పష్టం చేశారు. కుల గణన సర్వే పై బిజెపి నాయకుల తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ముందుగా గట్ల నర్సింగాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సామల లింగమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, లింగమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గ్రామంలో పర్యటించి, స్కూల్ విద్యార్థులతో, కూరగాయలు అమ్మే మహిళలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాత రంగారావు కి నివాళులర్పించిన.మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , రాష్ట్ర మాజీ విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు ,



ఖమ్మం/ వైరా నవంబర్ 7 (అక్షరంన్యూస్)

వైరా మండల పరిధిలోని తాటిపూడి గ్రామ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్, మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ తాత రంగారావు ఇటీవల మృతి చెందారు. వారి దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలతో నివాళు లు అర్పించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , మాజీ శాసనసభ్యులు రాష్ట్ర మాజీ విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు , కట్టా కృష్ణార్జున రావు , బిఆర్ అంబేద్కర్ ప్రజాసంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్ ,తాటిపూడి మాజీ సర్పంచ్ భద్రయ్య , బండి కోటయ్య , బాబు తదితరులు నివాళులు అర్పించారు.

# నాణ్యమైన ప్రత్తి, మంచి ధర కోసం ప్రతి పంట కోత...





### తీతలో తీసుకోవాల్సిన మెళకువలు..

ఖమ్మం/వైరా నవంబర్ 7( అక్షరంన్యూస్)

జిల్లాలో రైతుల సాగు చేసే ప్రధానమైన పంటల్లో ప్రత్తి పంట ముఖ్యమైనది. ఈ వాన కాలంలో జిల్లాలో ప్రత్తిని సుమారు 1.96 లక్షల ఎకరాలలో సాగు చేయడం ప్రస్తుతం తీత దశలో ఉన్న పత్తి, రైతులు ముమ్మరంగా ప్రత్తి తీతలు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ తరుణంలో నాణ్యమైన ప్రత్తి మరియు మార్కెట్లో మంచి ధర కోసం, ప్రత్తి తీతలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ప్రత్తిలో పూత దఫదఫాలుగా రావడం వల్ల ప్రత్తిని దాదాపు 4 సార్లు తీయవలసి వస్తుంది. బాగా ఎండిన ప్రత్తిని మాత్రమే గుల్లల నుండి వేరు చేయాలి. లేనిచో ప్రత్తితో పాటు తొడిమలు, కాడలు, ఆకులు వస్తాయి.ప్రత్తి తీత ఎక్కువగా చలికాలంలో తీయడం జరుగుతుంది. ఈ కాలంలో ఎక్కువగా మంచు కురియటం వలన ఉదయాన్నే ప్రత్తి తేమగా,ముద్దగా ఉంటుంది. కాబట్టి ప్రత్తిని ఉదయం 10 గం. ల నుండి ఒంటి గంట వరకు, సాయంత్రం 3 నుండి 6 గంటలలోపు తీయాలి. మరీ ఎండ సమయంలో మధ్యాహ్నం ఎక్కువ తీసినా ప్రత్తితో పాటు తొడిమలు, కాడ కూడా వస్తుంది. కావున సమయాన్ని పాటించాలి.

ప్రత్తి తీసిన తర్వాత నీడలో ప్లాస్టిక్ పట్టాల మీద/ తాటి ప్రతుల మీద వేసి ఆరబెట్టినట్లయితే గింజ గట్టిపడి ప్రత్తిలో తేమ శాతం తగ్గి శుభ్రంగా ఉంటుంది. తర్వాత గోనె సంచులలో తొక్కి తేమ తగలకుండా నిల్వ చేసుకొని, మార్కెట్ రేటు బాగా వున్నప్పుడు అమ్ముకోవాలి. ప్రత్తి తీసిన వెంటనే ఆరబెట్టకుండా సంచులలో తొక్కి నిల్వచేస్తే, లోపలవున్న తేమకు గింజ ముడుచుకపోవడం, దూది నాణ్యత తగ్గటం జరుగుతుంది.

ప్రత్తిని ఎండబెట్టుట మరియు నాణ్యతా ప్రమాణాలు..

ప్రత్తి నాణ్యత అనేది ప్రధానంగా జన్యు సంబంధమైనది. ఇది కొంత వరకు వాతావరణ పరిస్థితులు, పోషకాల యాజమాన్యం, పంటలలో చీడ పీడల తాకిడిపైన ఆధారపడి ఉంటుంది.అంతే కాకుండా ప్రత్తి నాణ్యత ముఖ్యంగా పింజ పొడవు, పింజ గట్టితనం, పింజ మృదుత్వం, పింజ పరిపక్వత మీద ఆధారపడి ఉంటుంది. ఈ నాణ్యత లక్షణాలు ప్రత్తి రకాలను బట్టి కూడా మారుతూ ఉంటాయి. అప్పుడు మార్కెట్లో ఏ ప్రత్తికి మంచి రేటు వస్తుందో, ఆ రకాన్ని ఎంపిక చేసుకోవలసి వుంటుంది.

లిచేనులో నుంచి ఏరిన ప్రత్తిని నీడలో మంచి నేల మీద / ప్లాస్టిక్ పట్టాల మీద మండెలు వేసి ఆరబెట్టాలి. ఇలా 1,2 రోజులు చేయడం వలన ప్రత్తిలో గింజ బాగా గట్టి పడటమే కాకుండా, తేమ శాతం కూడా తగ్గి ప్రత్తి శుభ్రంగా ఉంటుంది.

ప్రత్తిలో తేమ శాతం 10 లోపు (అనగా 8 లేదా 9%) ఉంటే మంచి రేటు లభిస్తుంది.

లి8% తేమ ఉన్న ప్రత్తిని గోనె సంచులలో తొక్కి తేమ తగలని చోట నిల్వ చేయవచ్చు. మంచి రేటు రాగానే మార్కేట్లో అమ్మవచ్చును.రైతులు పైన తెలిపిన మెలకువలను పాటించినట్లయితే నాణ్యమైన పత్తి మరియు మంచి ధర వచ్చే అవకాశం ఉంటుంది.

డా.కే. రవికుమార్ప్రోగ్రాం కోఆర్డినేటర్కృషి విజ్ఞాన కేంద్రం, వైరా

## కుర్నవల్లి గ్రామంలో వెంకట చలపతి గ్రామ సమైక్య ఆధ్వర్యంలో దొడ్డు రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 7 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో వెంకట చలపతి గ్రామ సమైక్య ఆధ్వర్యంలో దొడ్డు రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సమైక్య సభ్యులు రైతులు తో కలసి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు అందరూ వరి ధాన్యాన్ని విక్రయించాలని రైతులను కోరారు. ఖరీఫ్ 2024 -25 సంవత్సరంనకు ప్రభుత్వం దొడ్డు రకాని కి కనీస మద్దతు ధర2300 రూపాయలు గా నిర్ణయించారని ఏఈ.ఓ త్రివేణి తెలిపారు. ఈ క్రమంలో సీసీ నాగమణి, సంఘం సభ్యులు దూ ళ్ళ ఝాన్సీ, శీలం నాగమణి రమాదేవి, కృష్ణకుమారి, గుర్రాల పద్మావతి, సొసైటీ చైర్మన్ ఐలూరి ప్రదీప్ రెడ్డి, ఐలూరి శివారెడ్డి,గంటల వెంకటాచారి, సీలం సత్యనారాయణ రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఐలూరి వెంకటకృష్ణారెడ్డి, గుర్రాల గోపాలకృష్ణారెడ్డి, పోతురాజు వెంకటయ్య, ఐలూరి ఆదినారాయణ రెడ్డి, కట్ట దుర్గయ్య, వెన్నపూస చిన్న వెంకటరెడ్డి ఐలూరి వెంకట శేషారెడ్డి, సత్యనారాయణరెడ్డి గుర్రాల లక్ష్మారెడ్డి, ఏపీఎం చిన్న వెంకటేశ్వర్లు, జనార్దన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి మూసి నది పాదయాత్ర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



పెద్దపల్లి టౌన్ నవంబర్ 07 అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శుక్రవారం రోజున భువనగిరి నియోజకవర్గం సంగెం మూసీ నదీ వెంట పాదయాత్ర చేస్తున్న సందర్భంగా గురువారం రోజున సిఎం పాదయాత్రకి సంబందించిన ఏర్పాట్లను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి పర్యవేక్షించారు ఎమ్మెల్యే విజయరమణారావు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి.. సొసైటీ చైర్మన్ ఆయిలూరి ప్రదీప్ రెడ్డి



ఖమ్మం /తల్లాడ నవంబర్ 7 (అక్షరంన్యూస్)

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కుర్రవల్లి సొసైటీ చైర్మన్ ఐలూరి ప్రదీప్ రెడ్డి అన్నారు. కుర్నవల్లి సొసైటీలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం అందిస్తున్న

మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సన్నారకంధాన్యానికి 2320/- మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ అందజేస్తుందన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్దినం చేసుకొని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు శీలం వెంకటేశ్వర్ రెడ్డి, సేలం శ్రీనివాసరెడ్డి, సీఈవో ఒగ్గు నరసింహారెడ్డి, నాయకులు ఐలూరి శ్రీనివాస్ రెడ్డి, గంటల వెంకటాచారి, సేలం సత్యనారాయణ రెడ్డి, ఐలూరి శివారెడ్డి, పోతురాజు వెంకటయ్య, కట్ట దర్గయ్య, జనార్ధన్, ఐలూరు వెంకట్ ,కోటి సత్యనారాయణ రెడ్డి, ఐలూరు పిచ్చిరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైరా మండల విశ్వబ్రాహ్మణ బంధుమిత్రులకు విజ్ఞప్తి...

ఖమ్మం/వైరా నవంబర్ 7 (అక్షరంన్యూస్)

వైరా మండల విశ్వబ్రాహ్మణ బంధుమిత్రులకు విజ్ఞప్తి చాలా ముఖ్యమైన సమాచారం రేపు 9వ తేదీ నుండి కులగణన కోసం మన ఇంటికి రెన్యుమరేటర్లు వస్తున్నారు కనుక వారు అడిగే ప్రశ్నలలో భాగమైనటువంటి కులం గురించి అడుగుతారు కాలం నెంబరు 7లోప్రధాన కులం అడుగుతారు అప్పుడు విశ్వబ్రాహ్మణఅని చెప్పగలరు అదేవిధంగా కాలం నెంబరు 8లో మీరు చేసే వృత్తి అంటే ఉపకులం కమ్మరం,గాని కంచరి,గాని వడ్రంగం, గాని శిలాసిల్పం ,కంసాలి,చేసేవాళ్లు ఆ పని పేరు ఉపకులం కింద చెప్పగలరు ఇదే విషయాన్ని వైరా ఎండిఓ గారికి దరఖాస్తు ఇచ్చి తెలియపరచి వచ్చినాము కనుక మీరు కూడా తదనుగుణంగా ఈ సమాచారాన్ని తప్పకుండా చెప్పగలరు ఇదే విషయాన్ని వైరా ఎండిఓ కి దరఖాస్తు అందజేశారు.కనుక ఈ సమాచారాన్ని అందరికీ తెలియచేయగలరు.

## సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసోసియేషన్)పై అందరికీ అవగాహన ఉండాలి



ఎస్ ఐ గణేష్

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -07(అక్షరం న్యూస్ )

సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసోసియేషన్)పై

ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం అని ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్ అన్నారు గురువారం ముస్తాబాద్ మండల పరిధిలో నీ పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మండల వైద్య అధికారిని బత్తుల గీతాంజలి తో కలిసి సి పి ఆర్, ప్రథమ చికిత్స శిక్షణ ను రహదారి వెంటc ఉండే షాప్ కీపర్లు, ఆటో డ్రైవర్ లకు ప్రజలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ అందరికీ సిపిఆర్ ప్రక్రియ పై అవగాహన కల్పించే ప్రయత్నంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే బాధ్యతగా స్పందించి తోటి వ్యక్తుల ప్రాణాలను కాపాడి ప్రాణ దాతలు కావాలని కోరారు రోడ్డు పై వాహనాలు నడిపే క్రమంలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి వాహన దారులు ప్రమాదాలు జరిగిన వెంటనే బాధ్యతగా స్పందించి 108 అంబులెన్స్ కి గాని డయల్ 100 గాని సమాచారం ఇవ్వాలని, సకాలంలో దగ్గరలోని హాస్పటల్ కి తరలించి ప్రాణాలను కాపాడాలని కో రారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తులకు అకస్మాత్తుగా గుండె పోటు వచ్చినప్పుడు ప్రథమ చికిత్స గా ప్రతి వాహన చోదకులు సి.పి.ఆర్ పైన అవగాహన ఉండాలని అన్నారు

అనంతరం వైద్యు లు గీతాంజలి మాట్లాడుతూ

అత్యవసర సమయంలో ఏమి చేయాలో చాలామందికి తెలియదని ఆ గోల్డెన్ అవర్ లో హార్ట్ ఎటాక్ గురైన వారికి సిపిఆర్ ఎంతో ఉపయోగపడుతుందని,హార్ట్ ఎటాక్ వచ్చిన

సమయంలో సదరు వ్యక్తికి మనం ఇచ్చే ధైర్యం ముఖ్యమని అన్నారు. హార్ట్ ఎటాక్ వచ్చిన సమయంలో ఎలాంటి చికిత్స అందించి క్షతగాత్రులను కాపాడాలో తెలియజేసారు

ఎవరైనా హార్ట్ ఎటాక్, ఫిట్స్, పాముకాటుకు, కరెంటు షాక్ కు, యాక్సిడెంట్ కు గురైనప్పుడు ఆ అత్యవసర సమయంలో మనము అందించే సి పి ఆర్ శిక్షణ ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడగలం అని అన్నారు. ఎక్కువగా ప్రమాదాలకు గురైన వెంటనే గాయపడ్డ వారికి మానసిక ధైర్యం కల్పించడంకోసం మనం సపోర్ట్ గా వుంటూ ప్రథమ చికిత్స అందించి అంబులెన్స్ కు సమాచారం అందించాలని తెలిపారు ఏర్పాటు చేసిన అవగాహన శిక్షణ కార్యక్రమంలో సి.పి.ఆర్ పైన మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది పోలీస్ సిబ్బంది, ప్రజలు షాప్ కీపర్లు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

## సోషల్ మీడియా దుష్ప్రచారం దారుణం

- ఉగ్రవాదుల కన్నా వారు ప్రమాదకరం
- అలాంటి వారిపై చర్యలు తీసుకోకుండా ఉండలేం
- హోంమంత్రి అనిత హెచ్చరిక

అమరావతి,నవంబర్7( అక్షరంన్యూస్)

పులివెందుల ఎమ్మెల్యే నోటి నుంచీ వినకూడని మాటలు వస్తున్నాయని హోంమంత్రి వంగలపూడి అనిత ఎద్దేవా చేశారు. రాజకీయాలలో ఎవరున్నా.. మా కుటుంబ సభ్యులను సైతం నీచంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతి మహిళా రైతులు మానసిక క్షోభకు గురయ్యారన్నారు. మేం ఏరోజూ మిమ్మల్ని అడ్డుకోలేదన్నారు. ఇప్పుడు మీ ఆఫీసుల మీద దాడులు జరగలేదే అంటూ జగన్ను ఉద్దేశించి మాట్లాడారు. మాది ప్రజారంజక పరిపాలన.. 28 శాతం క్రైం రేట్ తగ్గిందన్నారు. రాజకీయ లబ్దికోసం అభంశుభం తెలీని ఆడపిల్లల విషయంలో మాట్లాడొద్దన్నారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసులను పని చేయనివ్వలేదని విమర్శించారు. మేం చేస్తున్న అరెస్టులు తప్పు కాదని.. ఏది పడితే అది మాట్లాడితే చూస్తూ ఊరుకోవాలా అంటూ మండిపడ్డారు. సోషల్ మీడియాలో పెట్టే పోస్టులు, ప్రచారంపై ఉగ్రవాదుల కంటే ఎక్కువ సీరియస్గా తీసుకోవాలన్నారు.ఇలాంటి వారికి బెయిల్ ఇవ్వడానికి వార్ రూం ఏర్పాటు చేస్తారట..భావ స్వేచ్ఛా ప్రకటనకి కూడా ఒక లిమిట్ ఉంటుందన్నారు. సోషల్ మీడియాను ఉగ్రవాదుల కంటే ఎక్కువగా తీసుకోవాలన్నారు. పేట్రేగిపోయి సోషల్ మీడియా ముసుగులో నోటికొచ్చినట్టు బూతులు మాట్లాడితే ఎవరినీ వదలమని హెచ్చరించారు. దీనికోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకు రావడానికి సిద్ధమయ్యామని చెప్పారు. స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో పోలీసు తలెత్తుకు తిరిగేలా చేస్తామన్నారు. ఎన్డీఏ కూటమిలో బరి తెగించే వాళ్ళు లేరన్నారు. నా మీద జాలి ఎందుకు కానీ? చాలామంది ఉన్నారు జాలి పడాల్సిన వారు ఉన్నారన్నారు. టీడీపీ వాళ్ళు పోస్టులు పెట్టినా కూడా వదలమన్న హోంమంత్రి.. మహిళ ఎవరైనా మహిళేనని స్పష్టం చేశారు.

## ప్రతిపక్ష హోదా లేనప్పుడు అసెంబ్లీకి వెళ్లి ఏం లాభం

### అందుకే అసెంబ్లీకి రాదల్చుకోలేదన్న జగన్

అమరావతి,నవంబర్7(( అక్షరంన్యూస్)

అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉండాలని వైసీపీ నిర్ణయించింది. ప్రతి 3 రోజులకు ఒకసారి మీడియా ద్వారా చంద్రబాబును ప్రశ్నిస్తానని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ప్రకటించారు. అసెంబ్లీలో అధికార, ప్రతిపక్ష కూటమి ఉంటాయని.. మేం కాకుండా ప్రతిపక్షం లేనపుడు మమ్మల్ని ప్రతిపక్షంగా గుర్తించాలని జగన్ కోరారు. ప్రతిపక్షాన్ని గుర్తిస్తే ఎంత మంది ఎమ్మెల్యేలు ఉన్నా నాయకుడు ఉంటారు కదా అంటూ వ్యాఖ్యానించారు. 40 శాతం ఓట్లు వచ్చిన వారిని గుర్తించరా అంటూ ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకుడిగా గుర్తిస్తే సభలో మైక్ ఇవ్వాలి.. సభా పక్ష నాయకుడికి, ప్రతి పక్ష నాయకుడికి మైక్ ఇస్తేనే ప్రజా సమస్యలు చెప్పే అవకాశం ఉంటుందని జగన్ పేర్కొన్నారు. సమస్యలు చెప్పనీయకుండా ఉండటానికే ప్రతిపక్ష పార్టీని గుర్తించటం లేదన్నారు. మైక్ ఇస్తే ప్రభుత్వాన్ని ఎండగడతామని భయమని ఆయన అన్నారు. మైక్ ఇవ్వనపుడు అసెంబ్లీకి వెళ్లి ఉపయోగం ఏమి ఉందని అన్నారు. మీడియా సమక్షంలో ప్రతిపక్షంగా వ్యవహరిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీ నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో బడ్జెట్ సహా కొన్ని చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఇప్పటివరకూ ఉన్న ఓటాన్ అకౌంట్ బడ్జెట్తో ఈ నెలాఖరుతో ముగియనున్న నేపథ్యంలో పూర్తి స్థాయి బడ్జెట్ను ప్రవేశపెట్టనున్నారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలన్న దానిపై బీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609